బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com


హైదరాబాద్ మంగళవారం, 20 అక్టోబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

యువతిగా నటిస్తూ హనీట్రాప్



వివరాలు 2లో..

సీఎం రేవంత్ రెడ్డితో మధుయాష్కీగౌడ్ భేటీ



వివరాలు 3లో..

గుజరాత్‌లో విద్యుత్తు సంక్షోభం..

- మోదీ స్వరాష్ట్రంలో చీకట్లు.. కోతలతో జనం అవస్థలు
- గ్రామీణ, వ్యవసాయ ప్రాంతాల్లో భారీగా కోతలు
- పరిశ్రమలకు వారంలో ఎనిమిది గంటలు పవర్ కట్
- వేల కోట్ల రూపాయల నష్టం
- లక్షల మంది ఉపాధిపై ప్రభావం



హైదరాబాద్, అక్టోబర్ 19 : ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో చీకట్లు కమ్ముకున్నాయి. తీవ్ర విద్యుత్తు సంక్షోభంతో రాష్ట్రం అల్లాడిపోతున్నది. కరెంటు కోతలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్, బొగ్గు కొరత, తగ్గిన పవన విద్యుదుత్పత్తి, జలవిద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన నీటి నిల్వలు తగ్గిపోవడం వంటి పరిణామాలు రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం పారిశ్రామిక ప్రాంతాల్లో వారానికి ఒకరోజు 8 గంటలపాటు విద్యుత్తు కోతలు విధించే చర్యలు చేపట్టింది. దీంతో పరిశ్రమల ఉత్పత్తి, దీపావళి ఆర్డర్ల సరఫరా, కార్మికుల ఉపాధిపై ఆందోళన వ్యక్తమవుతున్నది. రానున్న వేసవిలో నివాస ప్రాంతాలకూ విద్యుత్తు కోతలు తప్పకపోవచ్చన్న హెచ్చరికలు మరింత కలవరపెడుతున్నాయి.

మిగతా 4లో..

కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ కష్టాలే

- పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి
- కేసీఆర్ హయాంలో రూ.8వేల నుంచి 16,600 చేశాం
- ఇతర విభాగాలకూ గ్రూప్ విధానం అమలుచేయాలి
- కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తా
- హరీశ్‌రావు స్పష్టం



- సిద్దిపేట కార్మికులతో కలిసి అల్పాహారం, పలుకరింపు
- దసరా పండుగ సందర్భంగా చీరలు, డ్రెస్‌లు అందజేసి శుభాకాంక్షలు

సిద్దిపేట, అక్టోబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లయినా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు జీతాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నం టుతున్నా వారి జీతాలు మాత్రం

మిగతా 4లో..

ఇద్దరు రైతుల ఆత్మహత్య..



- సాగునీళ్లు లేక ఎండుతున్న పంటలు
- పెట్టుబడులూ వస్తలేవని మనస్తాపం
- కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో విషాదం

వివరాలు 3లో..

పాలమూరు-రంగారెడ్డి మోటర్లు బంద్..



- నడిపింది 2 మోటర్లు.. ఎత్తిపోసింది 2 టీఎంసీలు
- నార్లాపూర్ రిజర్వాయర్ సామర్థ్యానికి చేరకముందే ఆఫ్
- శ్రీశైలం నుంచి లిఫ్ట్‌కు అవకాశమున్నా సర్కార్ అలసత్వం
- పంపులను నడుపకుండా సాగు, తాగునీటి కష్టాలు
- ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న విమర్శలు

వివరాలు 2లో..

ఎల్‌నినో సంక్షోభం ప్రకృతి వైపరిత్యం కాదు..

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతే..



- 23 ప్రశ్నలతో దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ

వివరాలు 2లో..

ప్రపంచ అత్యంత కాలుష్య నగరాలు..

- ఒక్క భారత్‌లోనే ఎన్ని ఉన్నాయంటే..?
- గ్లోబల్ ర్యాంకింగ్‌లో బులంద్ షహర్‌కు 3వ స్థానం



న్యూఢిల్లీ, అక్టోబర్ 19 : ప్రపంచంలోని అత్యంత కలుషిత నగరాల గ్లో బల్ ర్యాంకింగ్‌లో భారత్ నుంచే అత్యధి కంగా ఉన్నాయి. ఈ గ్లోబల్ ర్యాంకింగ్ జాబితాలోని 20 నగరాల్లో 13 నగరాలు భారత్‌కు చెందినవే కావడం దేశంలో కాలుష్య స్థాయిని తెలియచేస్తున్నాయి. సోమవారం విడుదలైన ఈ గ్లోబల్ జాబితాలో వాయు కాలుష్యానికి అత్యధికంగా గురవుతున్న ఢిల్లీ లేకపోవడం గమనార్హం. సోమవారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటలకు(భారత కాలమానం) గాలి నాణ్యత సూచీ(ఏక్యూఐ) నుంచి సేకరించిన సమాచారం ప్రకారం యూపీలోని బులంద్‌షహర్ ప్రపంచవ్యాప్తంగా

మిగతా 4లో..


‘ప్రభుత్వ ఉద్యోగిపై దర్యాప్తునకు అనుమతి అక్కర్లేదు’



న్యూఢిల్లీ, అక్టోబర్ 19 : లంచం డిమాండ్ చేశాడని ప్రభుత్వ ఉద్యోగిపై వచ్చే ఆరోపణలపై అవినీతి నిరోధక చట్టం కింద విచారణ జరపడానికి ముందస్తు అనుమతి అవసరంలేదని సుప్రీంకోర్టు తెలిపింది. అటువంటి చర్య అధికారిక విధుల నిర్వహణకు సంబంధించినది కాదని, అందువల్ల ముందస్తు అనుమతి అవసరం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. తనపై అవినీతి అభియోగాన్ని నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాజస్థాన్‌కు చెందిన పోలీసు కానిస్టేబుల్ తేజారామ్ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేస్తూ జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీ, జస్టిస్ యూఎన్‌వీ అంజరియాతో కూడిన ధర్మాసనం ఈనెల 16న తీర్పు వెలువరించింది. ధర్మాసనం తరఫున జస్టిస్ అంజరియా తీర్పును వెలువరిస్తూ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 కింద తేజారామ్‌పై అభియోగాన్ని నమోదు చేస్తూ విచారణ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులో జోక్యం చేసుకోవడానికి రాజస్థాన్ హైకోర్టు నిరాకరించడాన్ని సమర్థించారు. 2018లో సవరించిన ఈ చట్టంలోని సెక్షన్ 7 తమ ప్రభుత్వ విధులను అక్రమంగా లేదా అధర్మంగా నిర్వహించేందుకు అనుచిత ప్రయోజనాన్ని స్వీకరించే, పొందే లేదా పొందేందుకు

మిగతా 4లో..

పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం



- మదీనా క్రాస్‌రోడ్డు సమీపంలోని బట్టల గోడౌన్‌లో ఎగసిపడిన మంటలు..
- దట్టమైన పొగతో ప్రజల్లో భయాందోళన
- ఫైరింజన్లతో మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది చర్యలు..
- ప్రమాద స్థలంలో ట్రాఫిక్‌కు అంతరాయం

హైదరాబాద్, అక్టోబర్ 19 : హైదరాబాద్ పాతబస్తీలోని మదీనా క్రాస్‌రోడ్డు సమీపంలో దసరా పండుగ వేళ భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ బట్టల దుకాణానికి చెందిన గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్ముకుంది. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానిక వ్యాపారులు, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గోడౌన్‌లో దుస్తులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు త్వరగా వ్యాపించినట్లు తెలుస్తోంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అప్రమత్తమై అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి

మిగతా 4లో..

మణిపూర్ హింసాకాండలో నలుగురు మృతి..

సీఎం నివాసం వద్ద మృతదేహాలతో నిరసన





ఇంఫాల్: మణిపూర్‌లో హింసాకాండ కొనసాగు తున్నది. రెండు చోట్ల జరిగిన కాల్పుల్లో నలుగురు మరణించారు. ఆగ్రహించిన స్థానికులు మృతదేహాలను సీఎం నివాసం వద్దకు తరలించి నిరసన తెలిపారు. తాజా హింసాత్మక ఘటనలతో మణిపూర్‌లో భద్రతా పరిస్థితి మరింత దిగజారింది. (మ్మిఅఅజూబతీ ఎఅశీశ్రీవఅఎవ) మొదటి ఘటనలో మైతేయి ప్రజలు, పాంగల్ ముస్లింలు నివసించే ప్రాంతంలో ఒక సంగీత కార్యక్రమం జరుగుతుండగా హింస చెలరేగింది. రాళ్ల దాడి, కాల్పులు జరుగడంతో పలువురు గాయపడ్డారు. బుల్లెట్ గాయాలైన 24 ఏళ్ల యువకుడు మరణించాడు.కాగా, ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఖమెన్‌లోక్ ప్రాంతంలో మరో హింసాత్మక ఘటన జరిగింది. సమీపంలోని కొండల్లో కట్టెల కోసం వెళ్లిన ముగ్గురు గ్రామస్తులను, కుకీ గిరిజన మిలిటెంట్లుగా అనుమానించిన వ్యక్తులు కాల్చి చంపారు. ఈ కాల్పుల్లో మరో ముగ్గురు వ్యక్తులు కూడా గాయపడ్డారు.అయితే ఈ హత్యలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. కట్టుదిట్టమైన భద్రత ఉన్న ఇంఫాల్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి మృతదేహాలను తరలించి నిరసన చేపట్టగా పోలీసులు వాటిని బలవంతంగా తొలగించారు. ఆందోళనకారును చెదరగొట్టేందుకు

మిగతా 4లో..

ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి



- గవర్నర్, సీఎం దసరా శుభాకాంక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 19 : రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పం దుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియా లని.. ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని వేర్వేరు ప్రకటనల్లో ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో ధైర్యం, ధర్మ నిష్ఠ, సత్ప్రవర్తన, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని గవర్నర్ ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని.. పండుగ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకులను బంగారం గా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవడం ప్రత్యేక సంప్రదాయమని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ కూడా వేర్వేరు ప్రకటనల్లో దసరా శుభాకాంక్షలు తెలిపారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

కరువు, ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు

● చైర్మన్‌గా భట్టి విక్రమార్క!



హైదరాబాద్, అక్టోబర్ 19 : తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని సమీక్షించి, వాటిని అధిగమించేందుకు అవసరమైన చర్యలపై సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఈ మంత్రివర్గ ఉపసంఘానికి డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి ఈ సబ్‌కమిటీలో సభ్యులుగా ఉండన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును ఈ కమిటీకి ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించారు. ఆయన సబ్‌కమిటీ సమన్వయ బాధ్యతలు నిర్వహించడంతోపాటు, కమిటీ తీసుకునే నిర్ణయాలు, సిఫార్సులపై ముఖ్యమంత్రికి ఎప్పటికప్పుడు సమాచారం అందించనున్నారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

హరిగోస పడుతున్న రైతాంగం



● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మహబూబ్ నగర్ : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లాలోని పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో ఎండిపోయిన వరి పంటలను బీఆర్ఎస్ శ్రేణులతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు.ఇది నిజమైన కరువు కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్ నినో పేరుతో కాలం వెలిబుచ్చుతున్నారని విమర్శించారు. పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండున్నర కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నార, ని వారంతా ప్రభుత్వంపై తిరగబడే అనివార్యత ప్రభుత్వమే కల్పించిందని పేర్కొన్నారు. రైతులు అధైర్య పడొద్దని అండగా ఉంటామని, ప్రభుత్వంతో పోరాడి నష్టపరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటామని బహిరంగం చెబుతున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డికి కరెంట్ సరఫరాపై అవగాహన, సోయి లేదని అన్నారు. నేటికి శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీటి లభ్యత ఉందని, నీటి లభ్యత ఉన్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడుపతలేరని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడపడంలో ఘోరమైన వైఫల్యం చెందిందిని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోవిందు నాయక్, అలీం పాల్గొన్నారు.

మెడికవర్ మరణాలపై ప్రశ్నిస్తే జర్నలిస్టు శంకర్‌పై కేసు..



హైదరాబాద్, అక్టోబర్ 19 : సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆస్పత్రిలో మరణాలపై ప్రశ్నించిన జర్నలిస్ట్ శంకర్ గౌడ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. మల్కాజిగిరి జిల్లా పరిధిలోని గోపాలపురం పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నంబర్ 269/2026 నమోదైంది. 2026 అక్టోబర్ 16న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బీఎన్ఎస్ లోని 126(2), 115(2), 351(2), 329, 324, 352 సెక్షన్లతో పాటు 3(5) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.జర్నలిస్ట్ శంకర్ గౌడ్‌తో పాటు మరో మహిళ పేరును కూడా నిందితుల వివరాల విభాగంలో నమోదు చేశారు. దీనిపై జర్నలిస్టులు, ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. జర్నలిస్టు గొంతు నొక్కే ప్రయత్నమా? ఫిర్యాదులోని ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. మెడికవర్ ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా, ఖమ్మంలో 2024లో నమోదైనమరోకేసుకుసంబంధించి కూడా జర్నలిస్ట్ శంకర్‌ను విచారణకు పిలిచినట్లు సమాచారం.

ఉరి తాళ్లతో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల నిరసన



నాగర్‌కర్నూల్ : జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నాగర్‌కర్నూల్ జిల్లాలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు మెడలో ఉరితాళ్లతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమను ఆదుకోకపోతే తమకు ఉరి తాళ్లే దిక్కవుతాయని పేర్కొన్నారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగులకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (జుఎం) కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం జేసీసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, కోశాధికారి ప్రవీణ్, సభ్యులు జగన్, రామకృష్ణ రెడ్డి, సురేష్, భీముడు పాల్గొన్నారు.

యువతిగా నటిస్తూ హనీట్రాప్



హైదరాబాద్, అక్టోబర్ 19 : హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన ఈ హనీట్రాప్‌ను చార్మినార్ జోన్ పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను చార్మినార్ జోన్ డీసీపీ కిరణ్ ప్రభాకర్ ఖరే సోమవారం మీడియాకు వెల్లడించారు. నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి అతని నేరచరిత్రను వివరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన కొండబత్తుల పవన్‌కుమార్ అనే యువకుడు ప్రస్తుతం కూకట్‌పల్లిలోని బాలాజీనగర్‌లో నివాసముంటున్నాడు. కొంతమంది యువతుల పే ర్లతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ నకిలీ ఖాతాలను సృష్టించి సైదాబాద్‌లో మోసాలకు పాల్పడుతున్నాడు. ఈ ఖాతాల ద్వారా వివిధ వ్యక్తులకు ఫ్రెండ్ లేదా ఫాలో రిక్వెస్ట్‌లు పంపి, వారిలో అమ్మాయిలా చాటింగ్ ప్రారంభించి.. క్రమంగా లైంగిక సంభాషణల వైపు మళ్లిస్తాడు. ఆ తర్వాత ఇతరుల నగ్న చిత్రాలను పంపి, బాధితుల నుంచి కూడా వారి నగ్నఫొటోలను సేకరిస్తాడు.ఇలా సేకరించిన నగ్న ఫొటోలు, వీడియోలను తన ఫోన్‌లో , ఇతర సోషల్‌మీడియా ఖాతాలలో భద్రపరుస్తాడు. ఆ తరువాత ఆ అమ్మాయి.. పవన్‌ను తన అన్నగా చాటింగ్‌లో పరిచయం చేస్తుంది. ఆ రకంగా పవన్ రంగంలోకి దిగి కాల్స్, వాట్సాప్, సోషల్‌మీడియా ద్వారా బాధితులను సంప్రదిస్తాడు. కొందరిని వ్యక్తిగతంగా కూడా కలుస్తాడు. బాధితుల నగ్నఫొటోలు, వీడియోలను చూపిస్తూ తన చెల్లెలితో పీఎస్‌లో ఫిర్యాదు చేయిస్తానని బెదిరించి డబ్బులు వసూలు చేస్తాడు. ప్రధానంగా యువకులతో పరిచయం పెంచుకుని నగ్న ఫొటోలు, వీడియోలు సేకరించేవాడు. నగ్నఫొటోలు బయటపెడతానంటూ నిందితుడు పలువురిని బెదిరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. సోషల్‌మీడియాలో చాటింగ్ ద్వారా పరిచయం చేసుకుని పోలీసు అధికారిని ట్రాప్ చేసినట్లు గుర్తించామని, యువతి సోదరుడుగా పరిచయం చేసుకుని వసూళ్లకు పాల్పడ్డాడని డీసీపీ తెలిపారు. నిందితుడు చేసిన పలు నేరాల కారణంగా మొత్తం రూ. 25. 16లక్షల మేర బాధితులు నష్టపోయినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. నిందితుడు తన నకిలీ ఖాతాల్లో ఎక్కువగా కోల్‌కతాకు చెందిన చందన అనే అమ్మాయి ఫొటోలను ఉపయోగిస్తున్నట్లు గుర్తించి ఆ అమ్మాయిని అప్రమత్తం చేశామని డీసీపీ తెలిపారు. నిందితుడు వెయ్యి మందికిపైగా వ్యక్తులతో చాటింగ్ చేసినట్లుగా పోలీసుల విచారణలో గుర్తించారు. 82 మందికి వారి నగ్నఫొటోలు, వీడియోలు పంపించారని, 13 ఫేక్ ఇన్‌స్టాగ్రామ్, 14 ఫేక్ ఫేస్‌బుక్ ఐడీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. బాధితుల్లో ఏపీ, కేరళ, తమిళనాడు, కర్ణాటక, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వారితో పాటు దుబాయ్, టర్కీ, పాకిస్తాన్, కెనడా దేశాలకు చెందిన వారు తొమ్మిదిమంది ఉన్నారన్నారు. నిందితుడి నుంచి మూడు సెల్‌ఫోన్లు, 3 సిమ్‌కార్డులు, ల్యాప్‌టాప్, పెన్‌డ్రైవ్‌ను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. హనీట్రాప్‌లో చిక్కుకున్నవారిలో డాక్టర్లు, వ్యాపారవేత్తలు, లెక్చరర్లు, ప్రైవేటు ఉద్యోగులు, డెలివరీబాయ్స్, గిగ్ డ్రైవర్లు ఉన్నారు. ఈ కేసు దర్యాప్తులో వేలాది వాట్సాప్ చాటింగ్‌లు ఉన్నాయని, నిందితుడి జాబితాలో వందల మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసు అధికారిని బ్లాక్‌మెయిల్ చేసిన క్రమంలో ఆయన పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రంగంలోకి దిగిన సైదాబాద్ పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో చార్మినార్‌జోన్ అడిషనల్ డీసీపీ మజీద్, సైదాబాద్ డివిజన్ ఏసీపీ సోమవెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో సంక్షోభం ప్రకృతి వైపరిత్యం కాదు..

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతే..

● 23 ప్రశ్నలతో దానసోజు శ్రవణ్ బహిరంగ లేఖ



హైదరాబాద్, అక్టోబర్ 19 : తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు, ఎల్‌నినో పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దానసోజు శ్రవణ్ అన్నారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, నేరపూరిత నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన మానవ తప్పిదమేనని మండిపడ్డారు.ఎల్‌నినో, కరువు పరిస్థితులపై వాతావరణ శాఖ ఏప్రిల్‌లోనే హెచ్చరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు నిద్రపోయిందని దానసోజు శ్రవణ్ విమర్శించారు. వర్షాకాలం ముగిసి పంటలు ఎండిపోయాక జీవో నెం.1523 ద్వారా కేబినెట్ సబ్ కమిటీని వేయడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేస్తూ 1,000 టీఎంసీలకు పైగా ప్రాణహిత వరద నీటిని సముద్రం పాలు చేశారని ఆరోపించారు. విద్యుత్ డిమాండ్‌ను సరిగ్గా అంచనా వేయలేక రోజుకు రూ. 42.92 కోట్ల ప్రజాధనాన్ని అధిక రేట్లకు కొనుగోలు చేస్తూ తగలేశారని అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ సభ్యులకు బహిరంగ లేఖను రాశారు. అందులో 23 సూటి ప్రశ్నలను సంధించారు.జీవో నెం. 1523లో నివేదిక సమర్పించడానికి ఎటువంటి గడువు గానీ, కరవు సహాయక చర్యల కోసం బడ్జెట్ గానీ కేటాయించలేదని, జలాశయాలు అడుగంటి తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న తరుణంలో జిల్లాలకు కేవలం రూ. 1 కోటి కేటాయించడం సిగ్గుచేటని శ్రవణ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వం ముందు ఐదు కీలక డిమాండ్లను ఉంచారు. సబ్-కమిటీకి 15 రోజుల గడువు విధించి తగిన నిధులు సమకూర్చాలని, కరవు పరిస్థితులపై చర్చించేందుకు వెంటనే ఉభయ సభల ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రూ. 20,000 కోట్ల అత్యవసర సప్లిమెంటరీ బడ్జెట్‌ను ఆమోదించాలని కోరారు. అలాగే కరవు ఖర్చులు, నీటి వృథా, విద్యుత్ కొనుగోళ్లపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు, పంట నష్టపోయిన ప్రతి రైతుకూ, కౌలు రైతులకూ తక్షణమే ఎకరాలవారీగా పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కుంభకోణాలు చేయడం వల్లే రూ.50 వేల కోట్లు దోచుకున్నారు

మన్నె క్రిశాంక్



హైదరాబాద్, అక్టోబర్ 19 : రేవంత్ రెడ్డి మరో తమ్ముడు అనుముల కృష్ణారెడ్డి చేస్తున్న సెటిల్మెంట్స్ దందాను బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ పూర్తి ఆధారాలతో బయటపెట్టారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొన్ని నెలల నుంచి హరీశ్ రావు, కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులంతా కొన్ని నెలల నుంచి ప్రస్తావిస్తున్న అంశం 22ఏ.. ఎట్లా కాంగ్రెస్ ప్రభుత్వం భూములను నిషేధిత భూములని చెప్పి దందాలు చేస్కోవడానికి, వీళ్ల దగ్గరికి వచ్చి సెటిల్‌మెంట్స్ చేసుకోవడానికి తీసుకున్న పెద్ద ఆయుధం 22ఏ అన్నారు.22 ఏ కంటే ముందు పెద్దలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఒకసారి మీడియాతో మాట్లాడుతూ.. చాలా సూటిగా ఒక పేరు చెప్పారు.. రేవంత్ రెడ్డి చిన్న సోదరుడు అనుముల కృష్ణారెడ్డి దగ్గరికి ఆనాడు పార్టీ నియోజకవర్గానికి ఫండ్స్ ఇవ్వాలని నా కొడుకుని పంపిస్తే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటేనే మీకు ఫండ్స్ ఇస్తమని అన్నారన్నారు. అనుముల కృష్ణారెడ్డి కేవలం ఎమ్మేల్యేలను బెదిరిస్తున్నడు.. డబ్బులు తీసుకుంటున్నడా అనుకుంటే అలాగే కాదు.. భూ దందాలు కూడా చేస్తున్నరన్నారు. మనకు దొరికింది ఒకటి.. దొరకంది ఈ రాష్ట్రంలో ఎన్ని ఉన్నయో రేవంత్ రెడ్డి అయితే బయటకు వచ్చి విచారణ చేపట్టరు. సీబీఐ విచారణ చేస్తే 22ఏలో ఎన్నెన్ని కుటుంబాల భూములు వాళ్ల పేరున వేసుకున్నరో.. నిషేధిత భూములను సెటిల్‌మెంట్స్ చేసుకుంటున్నరో స్పష్టంగా అర్థమవుతదన్నారు. చేవెళ్ల పరిధిలోని చందన్‌వల్లి గ్రామంలోని 363 సర్వే నంబర్‌లో అన్ని భూములు అసైన్డ్ భూములుగానే ఉన్నాయి కానీ ఈ ఒక్క భూమి మాత్రమే రిజిస్ట్రేషన్ అయింది. కానీ 363 సర్వే నంబర్‌లో ఉన్న నిషేధిత భూమిలో 363/3 ఒక్క భూమిని ఇటీవలే రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అసైన్డ్ భూమి నుంచి ఆ భూమిని అగ్రికల్చర్ భూమిగా మార్చారు. 363 సర్వే నంబర్‌లో అన్ని భూములు అసైన్డ్ భూములుగానే ఉన్నాయి కానీ ఈ ఒక్క భూమి మాత్రమే రిజిస్ట్రేషన్ అయింది. ఈ భూమి కోట శ్రీకాంత్ రెడ్డి అనే =9 కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి పేరిట, చేవెళ్ల నవనీత ద్వారా రిజిస్ట్రేషన్ అయింది. ఈ =9 కన్‌స్ట్రక్షన్స్ మొదటి పార్ట్‌నర్ , యజమాని రేవంత్ రెడ్డి తమ్ముడు అనుముల కృష్ణారెడ్డి అని అన్నారు.=9 కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ మంచిరేవులలో 75 కోట్ల విల్లాలో ఉంది. 22ూూ తీసుకొచ్చింది ఇలాంటి భూములను కొల్లగొట్టడానికే.. ఇలాంటి కుంభకోణాలు చేయడం వల్లనే రూ.50,000 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు.ట్యాక్స్ అని చెప్పే బీజేపీ, ఇన్ని స్కాంలు బయటపడుతున్నా ఎందుకు మౌనంగా ఉంటుంది..? అని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు.

పాలమూరు- రంగారెడ్డి మోటర్లు బంద్..

- నడిపింది 2 మోటర్లు.. ఎత్తిపోసింది 2 టీఎంసీలు
- నార్లాపూర్ రిజర్వాయర్ సామర్థ్యానికి చేరకముందే ఆఫ్
- శ్రీశైలం నుంచి లిఫ్టుకు అవకాశమున్నా సర్కార్ అలసత్వం
- పంపులను నడుపకుండా సాగు, తాగునీటి కష్టాలు తెచ్చిపెడుతున్నదని ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న విమర్శలు



కొల్లాపూర్, అక్టోబర్ 19 : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు లిఫ్ట్-1లోని నీటిని ఎత్తిపోసిన మోటర్లు బంద్ అయ్యాయి. నార్లాపూర్ రిజర్వాయర్ సామర్థ్యానికి చేరకముందే సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు పంపులను ఆఫ్ చేయడంతో నీటి ఎత్తిపోతలు నిలిచిపోయాయి. నార్లాపూర్లో నీటిమట్టం 6.5 టీఎంసీలకు చేరకముందే ప్రభుత్వం బాహుబలి మోటర్లను బంద్ పెట్టింది. బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన మోటర్లు సాయంత్రం ఆఫ్ చేయగా.. అదేరోజు రాత్రి 9:30 గంటల తర్వాత తిరిగి ప్రారంభించారు. సోమవారం మధ్యాహ్నం నాటికి ఆఫ్ అయ్యాయి. శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నా పీఆర్ఎల్ఐ పంపులను నడిపించేందుకు అవకాశం ఉన్నది.కానీ శ్రీశైలం జలాశయం నుంచి పీఆర్ఎల్ఐ అప్రోచ్ కెనాల్‌కు.. అక్కడి నుంచి ఇన్‌టేక్‌వెల్ ద్వారా పంప్‌హౌస్‌లోకి ఫ్లో కొనసాగుతున్నా పంప్‌లను బంద్ పెట్టడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. పంపులను మరికొన్ని రోజులు నడిపితే రిజర్వాయర్ పూర్తి సామర్థ్యంలోకి వచ్చేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మోటర్లను మళ్లీ ఆన్ చేసి ఏదుల రిజర్వాయర్‌కు కృష్ణా జలాలను తరలించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పీఆర్ఎల్ఐ పంపులను ఆన్ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ నాయకత్వం చేపట్టిన ఉద్యమంతోనే కాంగ్రెస్ సర్కార్ పంపులను ఆన్ చేసింది.. లేదంటే ఆన్ చేయకుండా కృష్ణా జలాలను ఆంధ్రాకు తరలించడమో?లేదా ఉన్న నీటిని ఎల్ నినోకు ఆవిరి చేసేదని పలువురు చర్చించుకుంటున్నారు. పాలమూరు పంపులను నడిపేందుకు కరెంటే సమస్యగా ఉన్నదా? అనే సందేహం రైతుల నుంచి వ్యక్తమవుతున్నది. పంపులు ఆన్ అయిన రోజే ప్రభుత్వానికి, గ్రిడ్‌కు తలెత్తిన సమన్వయలోపంతో ఫ్రీక్వెన్సీలలో హెచ్చుతగ్గులు వచ్చిన విషయం తెలిసిందే.. కానీ ప్రభుత్వం మాత్రం విద్యుత్తును ఆదా చేసేందుకు పంపులను నడిపించడకుండా సాగు, తాగునీటి కష్టాలను కొనితెచ్చి పెడుతుందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

ఇద్దరు రైతుల ఆత్మహత్య..

- సాగునీళ్లు లేక ఎండుతున్న పంటలు
- పెట్టుబడులూ వస్తలేవని మనస్తాపం
- కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో విషాదం



హైదరాబాద్, అక్టోబర్ 19 :సాగు నీరం దించడంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం.. అన్నదాతలకు శాపంలా మారుతున్నది. సరైన వర్షాలు లేక ఓవైపు.. కరెంట్ కోతలతో నీళ్లందక మరోవైపు పంటలు ఎండుముఖం పట్టాయి. కండ్ల ముందే పంటలు దెబ్బతింటుండటంతో చూసి తట్టుకోలేక ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాదకర ఘటనలు కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో సోమ వారం చోటుచేసుకున్నాయి. బాధిత రైతుల కుటుంబాల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కరీంపేటలో చెందిన నాంపెల్లి సాంబయ్య (55) తనకున్న రెండున్నర ఎకరాలతోపాటు మరో రెండెకరాలు కౌలుకు తీసుకొని, వరి సాగు చేశాడు. రూ.1.30 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. ఈ సారి కాకతీయ కాలువకు నీళ్లు విడుదల చేయకపోవడం, తన వ్యవసాయ బావిలో నీళ్లు అడుగంటడంతో ఆందోళనకు గురయ్యాడు. ఎండిపోతున్న పొలానికి నీళ్లు పారించలేక తీవ్ర మనోవేదన చెందాడు.

డీజే సౌండ్‌కు మహిళ మృతి

- సద్దుల బతుకమ్మ వేడుకల్లో విషాదం



కూసుమంచి (నేలకొండపల్లి), అక్టోబర్ 19 : సద్దుల బతుక మ్మ వేడుకల్లో డీజే సౌండ్ భరిం చలేక ఓ మహిళ తీవ్ర అస్వ స్థతకు గురై మృతిచెందింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మం డలం చెరువుమాధారంలో ఆది వారం రాత్రి చోటుచేసుకున్నది. అప్ప లనర్సింహాపురం గ్రామానికి చెందిన ఎలగాల భారతి (55) సద్దుల బతుకమ్మ కోసం చెరువు మాధారంలోని పుట్టింటికి వచ్చి ంది.వేడుకల సందర్భంగా గ్రా మంలో నాలుగు డీజేలను ఒకే చోట పెట్టడంతో ఆ ప్రాంత మం తా శబ్దాలతో దద్దరిల్లిపోయింది. భారతి ఆ శబ్దాల ధాటికి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే ఆమెను నేలకొండపల్లి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వినియోగించాలి : భట్టి



హైదరాబాద్, అక్టోబర్ 19 : ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియో గించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశిం చారు. సచివాలయంలో సోమవా రం ఆర్థికశాఖ ఉన్నతాధికారు ల తో ఆయన సమీక్షా సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిధుల వ్యయంలో వెనుకబడిన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయం, వైద్యం, ఇంధనం, పంచాయతీరాజ్ సహా కీలక శాఖల కార్యదర్శులతో వెంటనే సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఆర్థికశాఖలో సంసరణలు అమలు చేయాలని, ఆదాయ వనరుల సమీకరణతోపాటు రుణాల పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా వ్యయ నియంత్రణ పాటిస్తూనే, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత లేకుండా చూడాలన్నా రు. ఆర్థిక నిర్వహణలో అనుభవజ్ఞులైన నిపుణులు, కన్సల్టెంట్ల సలహాలు తీసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన వర్గాలకు చేరేలా పర్యవేక్షణ ఉండాలని స్పష్టంచేశారు.

14 నెలల ఆహార భద్రతకు ప్రణాళిక

ఎల్ నినో నేపథ్యంలో ముందస్తు సన్నద్ధత: ఉత్తమ్



హైదరాబాద్, అక్టోబర్ 19 : ప్రజా పంపిణీ వ్యవస్థపై ఆధారపడిన 3.42 కోట్ల మంది ప్రజల ఆహార భద్రతకు భరోసా కల్పించేందుకు 14 నెలల ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సోమవారం సచివాలయంలో పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ రాబోయే వ్యవసాయ సీజన్‌లో వర్షపాతం తగ్గినా రేషన్ సరఫరాలకు అంతరాయం కలగకుండా ధాన్యం సేకరణ, బియ్యం నిల్వల నిర్వహణకు ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ, సంక్షేమ పథకాలు, మధ్యాహ్న భోజనం తదితర అవసరాలకు కలిపి నెలకు సుమారు 2.38లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని బఫర్ గోదాముల్లో 9.64 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అందుబాటులో ఉన్నట్టు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్), ఇతర గుర్తించిన సరఫరాల ద్వారా మరో 18.91లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అందాల్సి ఉందన్నారు.

బీఆర్ఎస్ నేతల భూముల్లో యూట్యూబర్ దౌర్జన్యం

- పట్టుకుని దేహశుద్ధి చేసిన సిబ్బంది, స్థానికులు?
- నిరంజన్‌రెడ్డి బంధువుల ఫాంహౌస్‌లోకి చొరబడి వీడియోలు తీసిన కాంగ్రెస్ అనుకూల యూట్యూబర్
- పోలీసుల అదుపులో నిందితుడు కొడంగల్ నర్సింహ
- ఆయన నుంచే ఫిర్యాదు తీసుకొని, ఉల్టా బీఆర్ఎస్ నేతలపైనే కేసు పెట్టేలా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి



హైదరాబాద్, అక్టోబర్ 19 : తనను తాను ముఖ్యమంత్రి రేవంత్ అనుచరుడిగా చెప్పుకొనే ఓ యూట్యూబర్ బీఆర్ఎస్ నేతలు, వారి బంధువుల ఇండ్లను టార్గెట్ చేశాడు. వారి పొలాలు, ఫాంహౌస్‌ల్లోకి అక్రమంగా ప్రవేశించి ఫొటోలు, వీడియోలు తీయడమే పనిగా పెట్టుకున్నాడు. బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు నిత్యం వీడియోలు సృష్టించే సదరు యూట్యూబర్.. చివరికి జనమే దేహశుద్ధి చేశారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి బంధువుల ఫాంహౌస్‌లోకి అక్రమంగా చొరబడేందుకు ప్రయత్నించిన కొడంగల్ నర్సింహను పట్టుకున్న స్థానికులు.. వీపు సాపు చేసి, ఆయనను పోలీసులకు అప్పగించారు. అయితే ఈ ఘటనలో నిందితుడికి బుద్ధి చెప్పాల్సిన కాంగ్రెస్ నాయకులు.. ఉల్టా బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టేందుకు ప్రయత్ని స్తున్నారు.నారాయణపేట జిల్లా కోస్గి మండలం పోలేపల్లికి చెందిన యూట్యూబర్ నర్సింహ.. బీఆర్ఎస్ నాయకుల వ్యక్తిగత వివరా లతోపాటు, వారి వ్యవసాయ క్షేత్రాల్లోకి అనుమతి లేకుండా ప్రవే శించి వీడియోలు తీసి తన యూట్యూబ్ చానల్‌లో అప్‌లోడ్ చేసి అసత్య ప్రచారం చేస్తున్నట్టు బీఆర్ఎస్ శ్రేణులు చాలారోజులుగా ఆరోపిస్తున్నాయి. సోమవారం నర్సింహ మానవపాడు మండలం చండూరు దగ్గర ఉన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి బంధువుల వ్యవసాయ క్షేత్రంలోకి ప్రవేశించి అక్కడ వారు సాగు చేస్తున్న పామాయిల్ తోటతోపాటు అక్కడ ఉన్న ప్రదేశాలను చిత్రీకరిస్తున్న సమయంలో సిబ్బంది కంటపడ్డాడు. స్థానికుల సాయంతో వారు అతడిని పట్టుకునే క్రమంలో పారిపోయాడు. బీచుపల్లి సమీపంలోని తిమ్మాపూర్ దగ్గరలోగల ఓ ఉడిపి హోటల్‌లో ఉన్నట్టు తెలుసుకుని అక్కడికి చేరుకొని అతడిని ప్రశ్నించారు. సరైన సమాధానం రాకపోగా, ఉల్టా దౌర్జన్యానికి దిగడంతో స్థానికులు అతడిని పట్టుకుని దేహశుద్ధి చేసేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులూ అక్కడికి వచ్చి యూట్యూబర్‌కు మద్దతుగా నిలిచారు.ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవ జరిగే అవకాశం ఉన్నదని భావించిన పోలీసులు యూట్యూబర్‌ను ఇటిక్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పైనుంచి ఏ ఒత్తిళ్లు పనిచేశాయో తెలీదుగానీ.. ఈ ఘటనకు సంబంధించి కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టిన పోలీసులు.. బీఆర్ఎస్ నాయకులను మాత్రం కోదండాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఫామ్‌హౌస్, పొలంలోకి అక్రమంగా ప్రవేశించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేయకుండా, అతడి నుంచే ఫిర్యాదు తీసుకున్నట్టు సమాచారం. వనపర్తికి చెందిన మాజీ మంత్రిని నేరుగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు యూట్యూబర్‌ను ఇలాంటి కుట్ర పూరిత చర్యలకు ప్పాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనపై ఇటిక్యాల ఎస్సై రవిని వివరణ కోరగా యూట్యూబర్ తమ అధీనంలో ఉన్నాడని, అతడి నుంచి వివరాలు సేకరిస్తున్నట్టు తెలిపారు. ఇదే ఘటనకు సంబంధించి గద్వాల డీఎస్పీ మొగులయ్యను సంప్రదించగా.. జరిగిన ఉదంతం తన దృష్టికి రాలేదని చెప్పారు.

సీఎం రేవంత్ రెడ్డితో మధుయాష్కీగౌడ్ భేటీ

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన విషయాలపై ఇద్దరి మధ్య చర్చ

హైదరాబాద్, అక్టోబర్ 19 :
ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లో సోమవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎఐపిసి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మధుయాష్కీ గౌడ్ కు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి మధ్య సుమారు గంటన్నర పాటు సమావేశం కొనసాగింది.రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ప్రభుత్వంలో చేసిన సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పులపై వడ్డీ భారం తదితర అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమా చారం. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి త్వరలో మూడేళ్లు పూర్తికా నున్న నేపథ్యంలో, ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ పథ కాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరంపై చర్చ జరిగింది. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు, గృహ వినియోగదారులకు ఉచిత కరెంటు, దేశంలో ఎక్కడా లేని విధంగా సబ్సిడీ ధరకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ఉపాధి కల్పన.. మరీ ముఖ్యంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో నూతన కంపె నీలను ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉపాధి కల్పన తదితర సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వం సాధించిన పురోగతిని ప్రజలకు వివరించాలన్న దానిపై చర్చ జరిగింది. సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షలు నిర్వహిస్తూ తదను గుణంగా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. ఇతర సంస్థలు, కార్యక్రమాల పనితీరును సమీక్షించేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకుంటున్న తరహాలోనే, ప్రభు త్వ శాఖలు, పథకాల అమలుపైనా క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి నివేదికలు తీసుకోవాలనే అంశం చర్చకు వచ్చింది.

ఎఐపిసి బలోపేతానికి సహకరిస్తా: సీఎం

తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ను రాష్ట్రంలో బలోపేతం చేయడంపై కూడా సమావేశంలో చర్చించారు. ఎఐపిసి బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రొఫెషనల్స్‌ను భాగస్వాములను చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై సమర్థవంతమైన చర్చలకు వేదికగా ఎఐపిసి ను తీర్చిదిద్దే అంశాలు కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. వివిధ రంగాల్లో నిపుణులను ఎఐపిసి ద్వారా ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై వారు సమగ్రమైన నివేదికలు ఇవ్వడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఇటు ప్రభుత్వం గానీ, అటు పార్టీ గాని ప్రొఫెషనల్స్ సేవలను సద్వినియోగం చేసుకొని నూతన పాలసీలు, విధానాలు రూపకల్పనలో భాగస్వామ్యం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, మధుయాష్కి అభిప్రాయపడ్డారు.



చెరువుల వద్ద బతుకమ్మ ఆటలు

హైదరాబాద్, అక్టోబర్ 19 :
బతుకమ్మ ఆటలకు హైడ్రా అభివృద్ధి చేసిన చెరువులు వేదికల య్యాయి. కూకట్‌పల్లి నల్లచెరువుతో పాటు.. ఐడీఎల్ చెరువు, మాదాపూర్‌లోని సున్నం చెరువు, అంబర్‌పేట బతుకమ్మకుంట, ఉప్పల్ నల్లకుంట చెరువుల వద్ద పెద్ద మొత్తంలో మహిళలు బతు కమ్మ ఆటలాడారు. కూకట్‌పల్లి నల్లచెరువులోని బేబీపాండ్‌ను నీటి తో నింపడంతో అందులో బతుకమ్మలను వదిలి సందడి చేశారు. కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువులో గణేష్ నిమజ్జనాలకోసం ప్రత్యేకం గా తవ్విన చెరువు వైపు బతుకమ్మ ఆటలు జోరుగా సాగా యి. ఇదే పరిస్థితి అంబర్‌పేటలోని బతుకమ్మకుంటతో పాటు.. ఉప్పల్ నల్ చెరువులో కూడా బతుకమ్మ ఉత్సవాల సందడి కనిపించింది. కూకట్‌పల్లి నల్ల చెరువులో హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షించడమే కాకుండా.. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా.. బతుకమ్మలను తీసుకుని చెరువులో వదిలారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక చెరువుల్లో నీరు లేని పరిస్థితుల్లో హైడ్రా అభివృద్ధి చేసిన చెరువుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో మహిళలకు ఎంతో ఊరట లభించింది. 'గతంలో చెరువుల చెంత బతుకమ్మ ఆడడానికి అనువైన వాతావరణం ఉండేది కాదు.. కేవలం వాటిని గంగలో వదలడానికే పరిమితమ య్యేవారం.. ఇప్పుడు హైడ్రా అభివృద్ధి చేసిన చెరువులు వేదికలయ్యాయి' అని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. చెరువు చెంత బతుకమ్మ ఆటలాడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో డీసీపీ తనిఖీలు

కేసుల వివరాలు, సీసీ కెమెరాల పనితీరుపై ఆరా..

హైదరాబాద్, అక్టోబర్ 19 :
ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి సోమవారం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. సుమారు మూడు గంటల పాటు పోలీస్ స్టేషన్ ఆడిటోరియంలో ఏసీపీ మురళీకృష్ణ, ఇన్‌స్పెక్టర్ జాంగిర్ యాదవ్, ఎస్ఐలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేసుల వివరాలు, సిబ్బంది పనితీరు, సీసీ కెమెరాల పనితీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు.ముఖ్యంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై ఆరా తీశారు. ఫిర్యాదుదారులతో సఖ్యతగా మెలగాలని, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని అధికారులకు తెలిపారు.



బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ కష్టాలే

పెరుగక ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, రవాణా ఖర్చులతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే కార్మికుల జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇతర మున్సిపల్ విభాగాల కార్మికులకూ గ్రూపు విధానాన్ని వర్తింపజేయాలని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తానని స్పష్టంచేశారు. దసరా పండుగను పురస్కరించుకొని సోమవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో హరీశ్‌రావు ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి టిఫిన్ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన సొంత ఖర్చులతో మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు ప్యాంట్లు, షర్టులు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు చేస్తున్న సేవకు తన వంతుగా గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్ట వివరించారు. పట్టణం పరిశుభ్రంగా కనిపించడం వెనుక వారి కష్టం, త్యాగం, నిరంతర శ్రమ దాగి ఉన్నాయని చెప్పారు.కాంగ్రెస్ పాలనలో కార్మికులకు ఎప్పుడూ కష్టాలేనని హరీశ్‌రావు విమర్శించారు. నాటి రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో పారిశుద్ధ్య కార్మికులకు మూడు, ఐదు, ఆరు నెలలపాటు జీతాలు అందని పరిస్థితులు ఉండేవని దుయ్యబట్టారు. వేతనాల కోసం కార్మికులు ఎర్రజెండాలు పట్టుకొని ఆర్డీవో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేయాల్సి వచ్చేదని ఆయన గుర్తుచేశారు. అప్పట్లో ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనం రూ.8,300 మాత్రమే ఉండేదని, కాంట్రాక్టర్ల ప్రమేయంతో జీతాలు సకాలంలో అందడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యేవని పేరొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపు, ఇతర మున్సిపల్ విభాగాలకు గ్రూపు విధానం విస్తరణ, ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిషారం వంటి అంశాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా నెరవేర్చాలని హితవు పలికారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల జీవితాల్లోనూ వెలుగులు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి శ్రమకు తగిన ప్రతిఫలం అందే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టంచేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల వేతనాలను దశలవారీగా పెంచిందని హరీశ్‌రావు తెలిపారు.రూ.8,300 నుంచి రూ.16,600 వరకు పెంచడమే గాక కాంట్రాక్టర్లు, మధ్యవర్తుల ప్రమేయాన్ని తొలగించి ఏడుగురు కార్మికులతో ఒక గ్రూప్ ఏర్పాటుచేసి, ప్రభుత్వమే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమచేసే విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఫలితంగా వేతనాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి తగ్గిందని పేరొన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల వేతనాలను పెంచలేదని ఆరోపించారు. పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు పెంచాలని కోరడంలో తప్పేమీ లేదని, వారి డిమాండ్ న్యాయమై నదని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ఇండ్లకే పరిమితమైనప్పటికీ వారు మాత్రం ప్రాణాలు పణంగా పెట్టి వీధులను శుభ్రం చేశారని హరీశ్‌రావు కొనియాడారు. ఆ సమయంలో తాను మంత్రిగా ఉండి కార్మికుల వెంట తిరిగి భరోసా కల్పించానని, అవసరమైన కిట్లు ఇచ్చినట్టు వివరించారు. సంక్షోభ సమయాల్లో ముందుండి సేవలందించే కార్మికులకు తగిన వేతనం, గౌరవం, ఉద్యోగ భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించే విధానాన్ని ఇతర విభాగాలకూ విస్తరించాలని కోరారు.

గుజరాత్‌లో విద్యుత్తు సంక్షోభం..

గుజరాత్‌లోని గ్రామాలు, వ్యవసాయ ప్రాంతాల్లో ఇప్పటికే విద్యుత్తు కోతలు మొదలయ్యాయి. గ్రామాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా అందించే జ్యోతిగ్రామ్ పథకం అమలు ఉన్న ప్రాంతాల్లోనూ కోతలు విధిస్తున్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. సాగునీటి కోసం విద్యుత్తుపై ఆధారపడే రైతులకు మోటార్లు పనిచేయక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడు ఫేజ్‌ల సరఫరా ఉండే కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు ఆదా కోసం సింగిల్ ఫేజ్ సరఫరాకు మారే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. రానున్న వేసవిలో పరిస్థితులు మరింత దిగజారవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.విద్యుత్తు కొరత నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతాల్లో వారానికి ఒకరోజు ఎనిమిది గంటలపాటు సరఫరా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్దేశించిన వంతులవారీ సెలవు రోజుల్లో సాయంత్రం 4 గంటల నుంచి అర్ధరాత్రి వరకు కోతలు విధించనున్నారు. ఈ నిర్ణయం దక్షిణ గుజరాత్‌లోని పరిశ్రమలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. నవ్‌సారీ జీఐడీసీలోని 250కిపైగా చిన్న, పెద్ద పారిశ్రామిక యూనిట్లు ఈ కోతల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. సూరత్ సహా దక్షిణ గుజరాత్‌లోని వస్త్ర, వజ్రాల, తయారీ రంగ పరిశ్రమలు దీపావళి ఆర్డర్లను గడువులోగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఈ నిర్ణయం వెలువడింది. ఉత్పత్తి నిలిచిపోతే సరుకుల ప్యాకింగ్, లోడింగ్, రవాణా, పంపిణీ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడి వినియోగదారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కష్టమవుతుంది. సదరన్ గుజరాత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు అశోక్ జిరావాలా మాట్లాడుతూ.. ఈ కోతల వల్ల పారిశ్రామిక రంగానికి వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. 25 లక్షల మంది కార్మికుల ఉపాధిపైనా ప్రభావం చూపొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. గత 26 ఏండ్లలో ఇంత విస్తృత స్థాయిలో కోతలు విధించడం ఇదే తొలిసారి అని తెలిపారు.

ప్రపంచ అత్యంత కాలుష్య నగరాలు..

3వ స్థానంలో నిలిచింది. ఇక్కడ నమోదైన యూఎస్ ఏక్యూ విలువ 198గా ఉంది. దీన్ని 'అనారోగ్యకరమైనది'(అన్‌హెల్తీ)గా వర్గీకరించారు.త్రిపురలోని అగర్తల 181 ఏక్యూ విలువతో నాలుగవ స్థానంలో ఉంది. టాప్ 20 జాబితాలో ఉన్న ఇతర భారతీయ నగరాల్లో రాజస్థాన్‌లోని పాలి, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ ఉన్నాయి. ఈ రెండు నగరాల్లోనూ ఏక్యూఐ విలువ 174గా నమోదైంది. మధ్యప్రదేశ్‌లోని బుర్హన్‌పూర్‌లో కూడా 174 ఏక్యూఐ నమోదు కాగా, హర్యానాలోని రోహ్‌తక్‌లో 172 ఏక్యూఐ నమోదైంది. రాజస్థాన్‌లోని కోటాలో గాలి నాణ్యత సూచీ 170గా నమోదైంది. ఆ తర్వాతి స్థానాల్లో ముంబై(167), హాపుర్(166), హిస్సార్(165), బికనేర్(165), బరేలీ (164) ఉన్నాయి. ఈ గణాంకాలతో అత్యం త కాలుష్యంతో కూడిన పట్టణ ప్రాంతాల జాబితాలో ఈ నగరాలు చోటు సంపాదించుకున్నాయి.

దర్యాప్తునకు అనుమతి అక్కర్లేదు'

ప్రయత్నించే ప్రభుత్వోద్యోగులకు శిక్షను విధిస్తుంది. కొన్ని నేరాలపై విచారణ లేదా దర్యాప్తు చేపట్టేందుకు చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం అధికారులు ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని, అయితే రద్యాప్తు సంస్థ ఈ ముందస్తు అనుమతిని పొందలేదన్న తేజారమ్ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. గత తీర్పులను ఉటంకిస్తూ నిధుల దుర్వినియోగం, ఖాతాల్లో తప్పు నమోదులు, మోసం, నమ్మకద్రోహం, లంచం తీసుకోవడం వంటి నేరాలు సక్షన్ 17ఏ పరిధిలోకి రావని సుప్రీకోర్టు స్పష్టం చేసింది.

హింసాకాండలో నలుగురు మృతి..



బాష్పవాయువు ప్రయోగించడంతో పాటు లాఠీఛార్జ్ చేశారు.మరోవైపు రాజ్ మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ముఖ్యమంత్రి యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ పరామర్శించారు. సమీపంలోని ఎన్‌వోవో శిబిరాన్ని తొలగించడంతో సహా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తోక్చోమ్ లోకేశోర్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ హత్యల నేపథ్యంలో నిరసనలు వెల్లువెత్తడంతో ఇంఫాల్ నగరం దాదాపు స్తంభించింది.

పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం

తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు.రద్దీగా ఉండే వ్యాపార ప్రాంతం కావడంతో అగ్నిప్రమాదాన్ని చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలు, గోడౌన్‌లో జరిగిన ఆస్తి నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన..

యాంకర్ బుక్‌లో రూ.2.5 లక్షల కోట్ల బిడ్లు!



హైదరాబాద్, అక్టోబర్ 19 : భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు! రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) పబ్లిక్ ఇష్యూకు అంతర్జాతీయ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించింది. ఐపీఓకు ముందు నిర్వహించిన యాంకర్ బుక్‌లో సుమారు రూ.2.5 లక్షల కోట్ల విలువైన బిడ్లు వచ్చినట్లు పలు నివేదికలు వెల్లడించాయి. భారత క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో ఒక ఐపీవో యాంకర్ బుక్‌కు ఈ స్థాయిలో డిమాండ్ రావడం ఇదే తొలిసారని సంబంధిత వర్గాలు తెలిపాయి.మొత్తం రూ.30,213 కోట్ల సమీకరణ లక్ష్యంలో భాగంగా యాంకర్ బుక్ ద్వారా రూ.8,110 కోట్ల విలువైన షేర్లను కేటాయించేందుకు ఉంచగా.. వాటి కోసం వచ్చిన బిడ్లు అందుబాటులో ఉన్న మొత్తానికి 30 రెట్లకుపైగా ఉన్నట్లు సమాచారం. ఈ స్పందన జియో వ్యాపార వృద్ధిపై సంస్థాగత పెట్టుబడిదారులకు ఉన్న అంచనాలను ప్రతిబింబిస్తోందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. జియో యాంకర్ బుక్‌లో ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం. బ్లాక్‌రాక్, క్యాపిటల్ గ్రూప్, ఫిడెలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, టీ. రో ప్రైస్, ఫ్రోడర్స్, జేపీ మోర్గాన్ అసెట్ మేనేజ్‌మెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఇన్వెస్కో, జానస్ హెండర్సన్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సావరిన్ వెల్త్ ఫండ్లలో సింగపూర్‌కు చెందిన జీఐసీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడీఐఏ), ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (క్యూఐఏ), నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంక్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కూడా ఆసక్తి చూపినట్లు సమాచారం. విదేశీ లాంగ్-ఓన్లీ ఫండ్లు, సావరిన్ వెల్త్ ఫండ్లు, పెన్షన్ ఫండ్ల నుంచి వచ్చిన బిడ్లే మొత్తం డిమాండ్‌లో అధిక భాగాన్ని ఆక్రమించినట..భారత్‌లోని టాప్-10 మ్యూచువల్ ఫండ్లలో దాదాపు అన్నీ జియో యాంకర్ బుక్‌లో పాల్గొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్, ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్, కోటక్ మ్యూచువల్ ఫండ్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. బీమా, పెన్షన్ రంగాల నుంచి ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్, ఎస్‌బీఐ పెన్షన్ ఫండ్స్, హెచ్‌డీఎఫ్‌సీ పెన్షన్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సంస్థలు కూడా పాల్గొన్నట్లు నివేదికలు వెల్లడించాయి.యాంకర్ బుక్‌లో భారీ డిమాండ్ నేపథ్యంలో జియో యాజమాన్యం, ఐపీవో నిర్వహిస్తున్న బ్యాంకర్లపై షేర్ల కేటాయింపుల విషయంలో ఒత్తిడి పెరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పెద్ద విదేశీ లాంగ్-ఓన్లీ ఫండ్లు, సావరిన్ వెల్త్ ఫండ్లు, దేశీయ మ్యూచువల్ ఫండ్లలో కొన్ని ఒక్కొక్కటి 750 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. ప్రముఖ సంస్థలకు ఒక్కొక్కటికి సుమారు రూ.400 కోట్ల నుంచి రూ.450 కోట్ల విలువైన షేర్లు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపినట్లు నివేదిక పేర్కొంది. మరోవైపు, చిన్న మొత్తాల్లో పాల్గొనే అనేక ఫండ్లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల విలువైన షేర్లు కేటాయించే అవకాశం ఉందని సమాచారం. యాంకర్ బుక్‌కు సంబంధించిన అధికారిక వివరాలను తర్వాత వెల్లడించనున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవో అక్టోబర్ 21న ప్రారంభం కానుంది. అక్టోబర్ 23న ముగుస్తుంది. మొత్తం రూ.30,213 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1,065 నుంచి రూ.1,119గా నిర్ణయించారు. జియోకు ఉన్న భారీ వినియోగదారుల సంఖ్య, టెలికాం రంగంలో ఆధిపత్యం, 4జీ నుంచి 5జీ సేవలకు మార్పు, బ్రాడ్‌బ్యాండ్, ఎంటర్‌ప్రైజ్, ఏఐ, డిజిటల్ సేవల్లో వృద్ధి అవకాశాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్న అంశాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ఎడతెగని సామాజిక విధ్వంసం!



పాచిపోయిన అన్నంపై పంచదార చల్లి జనానికి తినిపించాలనుకునే తెలివితేటల్లో చాలామంది నాయకులు ఆరితేరిపోయారు. సామాన్యుల బతుకులను బాగుచేసే పనులు చేయడం మానేసి, తాయిలాలు ఎరేసి వాళ్ల ఓట్లను బుట్టలో వేసుకుంటున్నారు. ఇవాళ ఇస్తే రేపటికి మిగలని నాలుగు రూపాయలు వీళ్ల చేతిలో పెట్టి, వాళ్లు మాత్రం కూర్చున్నచోట నుంచి కదలకుండానే నాలుగు తరాలకు సరిపడా సంపాదించుకుంటున్నారు.ప్రజానీకంలో పలువురిని నిత్యం నిండా మత్తులో ముంచుతూ, సోయిరాకమునుపే వారి జేబులకు కత్తెరవేస్తున్న నేతలెందరో బయటికి మాత్రం ధర్మప్రభువులుగా పోజులు కొడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని పానశాలగా మార్చి ప్రజల రక్తాన్ని జుర్రుకుంటున్న వాళ్లను చూస్తే జలగలు కూడా సిగ్గుతో చచ్చిపోతాయి. జనం బలహీనతలను వాటంగా చేసుకుని వాళ్లు ఆడుతున్న రాక్షస రాజకీయ క్రీడలకు కుటుంబాలకు కుటుంబాలే సర్వనాశనమవుతున్నాయి!కాకలుతీరిన మన నాయకులు ఎప్పుడైనా రాజ్యాంగాన్ని చదివారో లేదో కానీ, అందులో ఆర్టికల్ 47 అని ఒకటి ఉంటుంది. ప్రజల పోషకాహార స్థాయిలను, జీవన ప్రమాణాలను పెంచడం రాజ్యం ధర్మమని అది చెబుతుంది. అందుకోసం ఆరోగ్యానికి హానికారకమైన మత్తుమందులూ పానీయాల వాడకాన్ని పూర్తిగా నిరుత్సాహపరచడం కూడా ఏలినవారి బాధ్యతేనని ఆ అధికరణ స్పష్టంగా పేర్కొంటోంది. ప్రజలకోసం పనిచేస్తామంటూ అదే రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవుల్లోకి వచ్చే నేతలకు దీని గురించి గుర్తుచేస్తే నోటితో నవ్వుతూనే నొసటితో వెక్కిరించిపోతారు. ఈ భూప్రపంచం మీద తమను మించిన ప్రజాసేవకులు మరెవరూ లేరన్నంతగా సొంత డబ్బులతో డప్పుకొట్టుకుంటూ ఎన్నికల బరిలోకి దిగే ఆ మహానుభావులు– అన్నింటికన్నా ముందు మందు బాటిళ్ల పంపకాలతోనే తమ రాజకీయాలు మొదలుపెడతారు. ఎలక్షన్లు ఏవైనా సరే– పగటి పూట పైకి మ్యానిఫెస్టోలు పట్టుకుని, చీకటిమాటున మద్యాన్ని ఏరులై పారిస్తుంటారు. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ఇలా ప్రారంభమైందో లేదో అంతలోనే మందు సీసాలతో విందులు చేయడానికి నాయకులు అన్ని ఏర్పాట్లు చేసేసుకుంటున్నారు. దాచేపల్లి వైకాపా ఛైర్మన్ అభ్యర్థిగా ఎంపికైన కొప్పుల రవి ఇంట్లో తాజాగా పోలీసులు తనిఖీ చేస్తే– జనానికి తాగబోయించడానికి తెప్పించి పెట్టుకున్న మద్యం భారీగా దొరికింది. మొన్నామధ్య తెలంగాణ మున్సిపల్ ఎన్నికల సమయంలోనూ మద్యం పంపకాలు యమజోరుగా సాగాయి. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం, అస్సాం, పుదుచ్చేరిలలో ఇటీవల ఎలక్షన్లు జరిగినప్పుడు ఓటర్లకు పంచిపెట్టడానికి సిద్ధంచేసిన దాదాపు 70లక్షల లీటర్ల లిక్కరును పట్టుకున్నట్లు ఎలక్షన్ కమిషన్ వర్గాలు మహాగొప్పగా సెలవిచ్చాయి. కానీ, అధికారులకు దొరికేది పిచ్చుక పిల్లంత అయితే, గుట్టుచప్పుడు కాకుండా మంది పొట్టల్లోకి నాయకులు పోయించే మందు కొండంత ఉంటుందని చెప్పడానికి అపరాధ పరిశోధనలేమీ చేయనక్కర్లేదు. ఇలా మూడు బీర్లు ఆరు సారాబుడ్లుగా వర్ధిల్లుతున్న రాజకీయాల పుణ్యమా అని ప్రభుత్వాలు కూడా ప్రాణాంతక మద్యాన్నే ముద్దుచేస్తున్నాయి. ప్రజాధనానికి, ప్రజారోగ్యానికి కాపలాకాయాల్సిన బాధ్యతను నిర్మొహమాటంగా గాలికొదిలేసి, పేరుగొప్ప ప్రగతి రథచక్రాలను పరమాద్భుతంగా పరుగులుదీయించడానికి మందునే ఇంధనంగా మార్చుకుంటున్నాయి!ఆల్కహాల్ మూలంగా తలెత్తుతున్న అనేక విపత్తులను తగ్గించడానికి ప్రభుత్వాలు సమర్థ మద్యనియంత్రణ విధానాలను అమలుచేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెవినిల్లు కట్టుకుని పోరుతోంది. అలాంటి మంచి పనులు చేయాలంటే మన సర్కార్లకు మనసు రాదు కదా... అందుకని అవి ప్రత్యేక విభాగాలను ఏర్పాటుచేసుకుని మరీ మద్యాదాయం పెంపునకు తెగ కష్టపడిపోతుంటాయి. తాము ఊళ్ల మీదకు తోలుతున్న మద్యంమహమ్మారి మూలంగా ఆడబిడ్డల తాళిబొట్లు తెగిపడుతున్నా వాటికి చీమకుట్టినట్టు కూడా ఉండదు. నేరగ్రస్థ రాజకీయాలకు వికృత రూపమైన వైకాపా అయితే ఇందులో నాలుగు ఆకులు ఎక్కువే చదివింది. మద్యాన్ని నిషేధిస్తామన్న వాగ్దానాన్ని ఏట్లో కలిపేశారని విమర్శించిన వారిపై జగన్ సీఎంగా ఉన్నప్పుడు తోకతొక్కిన తాచుమాదిరిగా కస్సుమన్నారు. మద్యం ఆదాయాన్ని తగ్గించి సంక్షేమ పథకాలను అడ్డుకోవాలన్న దుర్బుద్ధితోనే ప్రతిపక్షం విషప్రచారం చేస్తోందంటూ బడబడా మొసలికన్నీళ్లు కార్చేశారు. జనానికి మంచి చేయడంకోసమే వారింటిని ఒంటిని గుల్లచేసే మద్యాన్ని అమ్ముతున్నామనడం ఉంది చూశారూ... బెల్లం ముక్క ఇస్తా కానీ, కాస్త కత్తితో పొడిపించుకో అన్నట్టు లేదూ! నాయకులు ఇలా నిర్లజ్జగా వ్యవహరిస్తుండబట్టే మద్యపాన వ్యసనపరులు నానాటికి పెరిగిపోతున్నారు. పదిహేను పదహారేళ్ల పిల్లలు కూడా తాగితూలుతున్నారంటే నేతలది కాదా ఆ పాపం?క్యాన్సర్ల నుంచి మానసిక ఆరోగ్య సమస్యల వరకూ మద్యపానం మూలంగా రాని రోగాలంటూ ఏమీ లేవు. మందు అలవాటు కారణంగా చైనాలో ప్రతి లక్షమందికి ముప్పై మంది మగవాళ్లు చనిపోతుంటే– ఇండియాలో 63 మంది పురుషులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మద్యానికి బానిసలై మరణిస్తున్నవారు, జబ్బుపడి ఆసుపత్రుల పాలవుతున్నవారితో జరుగుతున్న ఉత్పాదకత నష్టం, వాళ్ల వైద్యచికిత్సలకు అవుతున్న ఖర్చులు, ఇతరత్రా అన్నీ కలిపి చూస్తే-మన దేశం ఏడాదికి జీడీపీలో 1.45శాతానికి సమానమైన సంపదను కోల్పోతోందని అంచనా. అంటే, ప్రస్తుత లెక్కల ప్రకారం అది అయిదు లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. సొమ్ము పోయి శని పట్టినట్టు, మద్యం మత్తులో జరుగుతున్న నేరాలూ ఘోరాలు జనానికి నిద్రలేకుండా చేస్తున్నాయి. ఆడపిల్లల మీద అఘాయిత్యాలు ఒకవైపు... పీకల్దాక తప్పతాగి తల్లిదండ్రులను, భార్యాబిడ్డలను చంపుతున్న ప్రబుద్ధుల దుర్మార్గాలు మరోవైపు మన సమాజం ఎటువెళ్తోందో అర్థం కాకుండా చేస్తున్నాయి. మెదడును మొద్దుబార్చే మద్యాన్ని ఫూటుగా తాగి బండ్లు తీసుకుని రోడ్లెక్కుతున్న మందమతుల కారణంగానైతే లెక్కలేనన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. బతుకు పంటలను పండించాల్సిన ప్రభుత్వాలే ఇంతగా చితిమంటలను ఎగదోస్తున్నాయి!ఖజానాను నింపుకోవడంకోసం జనారోగ్యాన్ని బలిపెడుతున్న నాయకులు మారాలంటే పశ్చిమాన పొద్దు పొడవాలేమో! కాబట్టి వాళ్లేదో చేస్తారనే చిత్తభ్రమలో ఉండటంకంటే కూడా మందుబాబులను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవడం మేలు. తిరుపతి జిల్లా నవాబుపేట గ్రామం 55ఏళ్లుగా మద్యాన్ని ఆమడదూరంలో ఉంచుతోంది. ప్రకాశం జిల్లాలోని కాటంవారిపల్లెలో కూడా అర్ధశతాబ్ద కాలంగా అదే కట్టుబాటు అమలవుతోంది. ఆ చుట్టుపక్కల మరికొన్ని గ్రామాలూ, ఇతర జిల్లాల్లోని కొన్ని పల్లెలూ దశాబ్దాల క్రితమే మద్యం అమ్మకాలను నిషేధించాయి. తెలంగాణలోనూ ఇలాంటి గ్రామాలున్నాయి. కరీంనగర్ జిల్లా లక్ష్మాజిపల్లి వాసులు కూడా కొద్దినెలల క్రితం అదే నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఝార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని కొన్ని గిరిజన పల్లెలూ మద్యాన్ని ఊరవతలికి తరిమేస్తూ తీర్మానాలు చేశాయి. మద్యపాన దురలవాటుతో ప్రబలమవుతున్న సామాజిక సంక్షోభంలోంచి బయటపడే మార్గమేంటో ఈ గ్రామాలన్నీ స్పష్టంగా చాటిచెబుతున్నాయి!

జర్నలిస్టు వడ్డూరి మృతికి టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

నివాళులర్పించిన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్, అక్టోబర్ 19:

అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటు తో మరణించిన సీనియర్ జర్నలిస్టు వడ్డూరి శ్రీనివాసరావు బౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నివాళులర్పించారు. సోమవారం మధ్యాహ్నం శ్రీనివాసరావు బౌతిక కాయానికి నాగోల్ స్మశాన వాటిలో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియలకు హాజరైన మామిడి సోమయ్య శ్రీనివాసరావు బౌతిక కాయం పై పూలమాల ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్ కూడా శ్రీనివాసరావు కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను మామిడి సోమయ్య పరామర్శించి ఓదార్చారు. నలభై ఏళ్ళుగా జర్నలిజం వృత్తిలో కొనసాగిన వడ్డూరి శ్రీనివాసరావు చివరిదాకా వృత్తిని నమ్ముకొని, నీతి నిజాయితీతో జీవించారని మామిడి సోమయ్య పేర్కొన్నారు. పలు ప్రధాన పత్రికల్లో సబ్ ఎడిటర్, సీనియర్ సబ్ ఎడిటర్ గా నిబద్ధతతో పని చేసిన శ్రీనివాసరావు మరణం మీడియా రంగానికి, జర్నలిజానికి తీరని లోటు అని అన్నారు. శ్రీనివాసరావు జర్నలిస్టుగా నలభై ఏళ్ళు పనిచేసినా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం పొందలేకపోయారని, ఇంటి స్థలం కల నెరవేరకుండానే చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో ఉన్న శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



ప్రజావాణికి 35 దరఖాస్తుల రాక



-అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

ప్రజావాణికి 35 దరఖాస్తుల వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 35 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయం, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు రాలేదు.

జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓ లు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 0 , చందుర్తి మండలం 01 , ఇల్లంతకుంట మండలం10 , గంభీరావుపేట మండలం 04 , కోనరావుపేట మండలం 0 , ముస్తాబాద్ మండలం 0, రుద్రంగి మండలం,0 తంగళ్లపల్లి మండలం 01, వీర్నపల్లి మండలం 0, వేములవాడ అర్బన్ మండలం 0, వేములవాడ రూరల్ మండలం 01, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి దరఖాస్తులు రాలేదు.

మండల, డివిజన్ స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు.

ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు..

- కలెక్టర్ గరిమ అగ్రవాల్



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల :

విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరిసి, ప్రతి కుటుంబంలో సంతోషాలు నిండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. దసరా పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

దసరా అంటే పండుగ మాత్రమే కాదని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తూ అందరిలో ఆశలను, ధైర్యాన్ని, నూతనోత్సాహాన్ని నింపే పర్వదినమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఎదురయ్యే కష్టాలు తొలగి, సంతోషాలు చిగురించాలని, ప్రతి కుటుంబం ప్రేమాభిమానాలతో, ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు, ఆత్మీయులతో కలిసి దసరా పండుగను ఆనందోత్సాహాల మధ్య చేసుకోవాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు, ప్రతి మనసులో సంతోషం, ప్రతి కుటుంబంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.



మల్లారెడ్డిపేటలో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

-పూల పండుగలో మహిళల కోలాహలం..

-బతుకమ్మ పాటలతో మార్మోగిన గ్రామం



బలగం టీవీ, గంభీరావుపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగను మహిళలు, యువతులు అత్యంత ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి, చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు ఆలపించారు. ఆటపాటలతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.

బహుజన సేన ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన సదస్సు

మహనీయుల ఆశయాలతో విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి – బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బహుజన సేన ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజ్యాంగ అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కదిరే కృష్ణ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు డాక్టర్ కదిరే కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో నిర్వహించనున్న రాజ్యాంగ అవగాహన సదస్సు ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్య, విజ్ఞానం, సమానత్వం, సామాజిక న్యాయంపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రజలకు వివరించడంలో అవగాహన సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు రాజ్యాంగంపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.మహనీయుల ఆశయాల సాధన కోసం డాక్టర్ కదిరే కృష్ణ చేపడుతున్న సామాజిక చైతన్య ఉద్యమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బహుజన సేన శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షుడు గుడిసె మనోజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్ యాదవ్, గుడిసె శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గండిలచ్చపేటలో అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన



బలగం టీవీ, తంగళ్లపల్లి:

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో కొలువుదీరిన అమ్మవారిని బీఆర్ఎస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులకు తీర్థప్రసాదాలు అందజేసి, అమ్మవారి కండువాలతో ఘనంగా సన్మానించారు. ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యులు చూపుతున్న చొరవను నాయకులు అభినందించారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ బండి దేవదాస్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కుల నాగరాజు యాదవ్, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యువజన నాయకుడు మోతె మహేష్ యాదవ్, పిఏసీఎస్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, పడిగేలా రాజు, అమర్ రావు, జగన్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, బల్లెపు ప్రశాంత్, పొన్నం శంకర్, జంగా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి పండుగ కొనుగోళ్లు

బలగం టీవీ, హైదరాబాద్

ఈ పండుగ సీజన్ లో వినియోగదారులు తమకు ఇష్టమైన మోటార్ సైకిల్‌ను ఇంటికి తెచ్చుకోవటాన్ని సులభం చేస్తూ, జావా యెజ్డ్ మోటార్సైకిల్స్ పలు ఆకర్షణీయమైన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందిస్తోంది. ఓనర్ షిప్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ఫైనాన్సింగ్ సొల్యూషన్లను రూపొందించింది. ఈ పండుగ ఆఫర్లలో భాగంగా, జావా యెజ్డ్ మోటార్సైకిల్స్ అనేక రకాల సౌకర్యవంతమైన ఫైనాన్సింగ్ సొల్యూషన్ల ద్వారా, ఎక్కువ మంది రైడర్లు, ఆశించే స్థాయి నుంచి స్వంతం చేసుకునే స్థాయికి చేరుకోవటానికి సహాయం చేస్తోంది. వినియోగదారులు 100శాతం వరకు ఫండింగ్, జీరో డౌన్ పేమెంట్ తో ఫైనాన్సింగ్ పరిష్కారాలను పొందవచ్చు. ఈ సందర్భంగా క్లాసిక్ లెజెండ్స్ సహ వ్యవస్థాపకుడు అనుపమ్ థరేజా మాట్లాడుతూ.. చాలా మంది రైడర్లకు, జావా, యెజ్డీ లేదా బీఎస్ఏ వంటి మోటార సైకిళ్లు స్వంతం చేసుకోవడం అనేది కేవలం ఒక మోటార్ సైకిల్‌పై ఇంటికి తెచ్చుకోవటం మాత్రమే కాదు, అది ఒక ప్రత్యేకమైన మోటార్ సైక్లింగ్ సంస్కృతిలో భాగం కావడం లాంటిదన్నారు. ఈ పండుగ సీజన్ లో, తాము మరింత సౌలభ్యం, సౌకర్యాన్ని అందించే ఫైనాన్సింగ్ సొల్యూషన్ల ద్వారా ఆ ఆకాంక్షను నెరవేర్చుకోవడాన్ని సులభం చేస్తున్నామన్నారు. ఈ ఆఫర్లు మొదటి అడుగును సులభం చేయడానికి రూపొందించినట్లు తెలిపారు. తద్వారా ప్రామాణికత, వ్యక్తిత్వం, మోటార్ సైక్లింగ్ ఆనందం చుట్టూ నిర్మించబడిన ఈ కమ్యూనిటీలో ఎక్కువ మంది రైడర్లు చేరడానికి వీలు కలుగుతుందన్నారు.

చెడుపై ఎప్పటికైనా విజయం సాధించేది మంచే



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మహాశక్తి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

ఘనంగా చండీయాగం, భవానీ దీక్ష విరమణ మరియు రావణ దహన కార్యక్రమాలు

ప్రజలందరికీ దసరా విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్

బలగం టీవీ, కరీంనగర్:

చెడుపై ఎప్పటికైనా విజయం సాధించేది మంచేనని, అధర్మానికి ఎప్పటికీ చోటు ఉండదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం కరీంనగర్‌లోని ప్రసిద్ధ మహాశక్తి ఆలయంలో ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారికి అర్చనలు జరిపిన ఆయన, ఆలయంలో నిర్వహించిన చండీయాగంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం భవానీ దీక్షను విరమించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలోనూ ఆయన ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు.. విదేశాల్లోనూ తెలుగు వారి వేడుకలు

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణతో పాటు తెలుగు రాష్ట్రాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయని బండి సంజయ్ తెలిపారు. పండుగ సందర్భంగా చిన్నారులు సైతం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం అభినందనీయమన్నారు. కరీంనగర్ మహాశక్తి ఆలయంలో ఈసారి గత ఏడాదితో పోలిస్తే ఉత్సవాలు మరింత ఘనంగా జరిగాయని, వేలాది మంది భక్తులు ఇక్కడే దీక్షలు స్వీకరించారని పేర్కొన్నారు. భక్తితో అమ్మవారిని కొలిస్తే భక్తుల కోరిన కోర్కెలు నెరవేరుతాయని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను సమున్నతంగా కాపాడుతూ.. విదేశాల్లో నివసిస్తున్న తెలుగు కుటుంబాలు సైతం పెద్ద ఎత్తున దేవీ నవరాత్రి వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.

ప్రవర్తన మార్చుకుని ఇతరులకు సేవ చేయాలి

మహిషాసుర మర్దిని చరిత్ర కూడా చెడుపై మంచి సాధించిన విజయాన్నే చాటిచెబుతోందని బండి సంజయ్ అన్నారు. ఎవరైనా పొరపాటున తప్పులు చేసి ఉంటే, ఇకనైనా తమ ప్రవర్తనను మార్చుకుని సమాజానికి, తోటి ఇతరులకు సేవ చేయాలని ఆయన హితవు పలికారు. అప్పుడే అమ్మవారి కరుణాకటాక్షాలు సంపూర్ణంగా లభిస్తాయని చెప్పారు. ఈ పవిత్ర విజయదశమి సందర్భంగా హిందూ బంధువులందరికీ ఆయన హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.



పెద్దపల్లి జిల్లాలో చైన్ స్నాచింగ్ కలకలం..

మహిళ మెడలో నుంచి 5 తులాల బంగారం గొలుసు అపహరణ!

బొంపల్లిలో బతుకమ్మ ఆడుకుంటున్న మహిళపై దుండగుడి దాడి

ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసిన పెద్దపల్లి పోలీసులు

బలగం టీవీ, పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లాలో పండుగ వేళ దొంగలు రెచ్చిపోయారు. పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

బొంపల్లి గ్రామంలో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుకుంటున్న సమయంలో దబ్బెట గౌరమ్మ అనే మహిళ మెడలో నుంచి గుర్తుతెలియని దుండగుడు ఏకంగా 5 తులాల బంగారు గొలుసును క్షణాల వ్యవధిలో లాక్కెళ్లాడు. పండుగ సంబరాల్లో నిమగ్నమై ఉన్న సమయంలో ఈ ఘటన జరగడంతో బాధితురాలు, గ్రామస్తులు షాక్‌కు గురయ్యారు.

సమాచారం అందుకున్న వెంటనే పెద్దపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దుండగుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది

బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యం

ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ అండగా ఉంటుంది

సీపీ అంబర్ కిషోర్ ఝా



బలగం టీవీ, రామగుండం

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయడమే పోలీస్ శాఖ లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించిన సీపీ, సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చట్ట పరిధిలోని ప్రతి ఫిర్యాదుపై జాప్యం లేకుండా పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల ఫిర్యాదుల విషయంలో సున్నితంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడైనా సీపీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ఆపదలో ఉన్నవారికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

పండుగ పూట రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం

ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు!

తంగేడు పూల కోసం అడవికి వెళ్లిన వంకాయల లక్ష్మణ్

బతుకమ్మ వేడుకల వేళ రుద్రంగి మండలంలో తీవ్ర కలకలం

బలగం టీవీ, సిరిసిల్ల:

బతుకమ్మ పండుగ పూట రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. అడవికి వెళ్లిన ఓ వ్యక్తిపై ఎలుగుబంటి తీవ్రంగా దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలను రేకెత్తించింది.

తంగేడు పూల కోసం వెళ్లి ఘటన

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన వంకాయల లక్ష్మణ్ అనే వ్యక్తి బతుకమ్మ పండుగ సందర్భంగా పేర్చడానికి కావలసిన తంగేడు పూలను కోసుకురావడానికి సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లాడు. పూలు సేకరిస్తున్న క్రమంలో పొదల్లో నుంచి హఠాత్తుగా వచ్చిన ఎలుగుబంటి అతడిపై దాడి చేసింది. ఈ దాడిలో లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

ఆసుపత్రికి తరలింపు

బాధితుడి కేకలు విన్న పరిసర ప్రాంతవాసులు, స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఎలుగుబంటిని బెదరగొట్టారు. అనంతరం రక్తపు మడుగులో ఉన్న లక్ష్మణ్‌ను చికిత్స నిమిత్తం అత్యవసరంగా సమీపంలోని దవాఖానకు తరలించారు. పండుగ పూట ఈ ఘోరం జరగడంతో రుద్రంగి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



కెనడాలో ఘోర అగ్నిప్రమాదం

నలుగురు సైనికులు మృతి, 39 మందికి తీవ్ర గాయాలు!
అల్బెర్టా మిలిటరీ శిక్షణా స్థావరంలో దారుణం
లైవ్-ఫైర్ శిక్షణ సమయంలో వేగంగా వ్యాపించిన మంటలు
తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మార్క్ కార్నీ

బలగం టీవీ, అల్బెర్టా:

కెనడాలోని అల్బెర్టా ప్రావిన్స్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్థానిక సైనిక శిక్షణా స్థావరంలో హఠాత్తుగా చెలరేగిన ఘోర అగ్నిప్రమాదంలో నలుగురు కెనడియన్ సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో 39 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో 19 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సైనిక అధికారులు వెల్లడించారు.

క్షణాల్లో చుట్టుముట్టిన మంటలు

మిలిటరీ స్థావరంలో సైనికులు లైవ్ మందుగుండు సామగ్రితో యుద్ధ శిక్షణ (Live-fire training) పొందుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. శిక్షణ సందర్భంగా అక్కడే ఉన్న గడ్డి మైదానంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో గంటకు 96 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచడంతో, మంటలు కేవలం 30 నుంచి 60 సెకన్ల వ్యవధిలోనే అత్యంత వేగంగా విస్తరించాయి. ఊహించని రీతిలో మంటలు చుట్టుముట్టడంతో సైనికులు తప్పించుకునే అవకాశం లేకుండా పోయిందని, దీంతో తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం సంభవించిందని అధికారులు పేర్కొన్నారు.

దేశ చరిత్రలోనే ఘోర విషాదం

ఈ దారుణ దుర్ఘటనపై కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శాంతికాలంలో కెనడా గడ్డపై తమ దేశ సైనిక దళాలకు ఎదురైన అత్యంత ఘోరమైన విషాదకర ఘటనలలో ఇది ఒకటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన సైనికుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ప్రధాని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

కాలిఫోర్నియాలో ఎన్నికల మోసం కేసు

ఇద్దరు భారతీయ జూనియర్లతో సహా 28 మందిపై అభియోగాలు!
గ్రీన్ కార్డు హోదాతో అక్రమంగా ఓటు హక్కు వినియోగించుకున్న వైనం
'ఆపరేషన్ ప్రొటెక్ట్ ది వోట్' కింద దర్యాప్తు ముమ్మరం చేసిన యూఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్
నేరం రుజువైతే ఐదేళ్ల వరకు ఫెడరల్ జైలు శిక్ష ముప్పు

బలగం టీవీ, వాషింగ్టన్:

అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో జరిగిన ఎన్నికల మోసం కేసులో ఇద్దరు భారతీయ జాతీయత కలిగిన వ్యక్తులతో సహా మొత్తం 28 మంది గ్రీన్ కార్డ్ హోల్డర్లపై యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (న్యాయ శాఖ) సోమవారం అధికారికంగా అభియోగాలు మోపింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటానికి, అక్రమాలను అరికట్టడానికి చేపట్టిన 'ఆపరేషన్ ప్రొటెక్ట్ ది వోట్' (Operation Protect the Vote)లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

అమన్‌దీప్ కౌర్, కమలేష్ షాలపై ఆరోపణలు

అభియోగాలు ఎదుర్కొంటున్న వారిలో అమన్‌దీప్ కౌర్ (30), కమలేష్ షా (67) అనే ఇద్దరు భారతీయులు ఉన్నట్లు న్యాయ శాఖ పేర్కొంది.

రాంచో పలోస్ వెర్డెస్‌కు చెందిన అమన్‌దీప్ కౌర్ అమెరికా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే క్రమంలో, 2022 డిసెంబర్‌లో మోసపూరితంగా ఓటరుగా రిజిస్టర్ చేసుకుని.. 2024 నవెంబర్‌లో జరిగిన యూఎస్ అధ్యక్ష ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సాక్రమెంటో నివాసి అయిన కమలేష్ షా.. 2024 నవంబర్ సాధారణ ఎన్నికల రోజునే నేరుగా అక్రమంగా ఓటరుగా రిజిస్టర్ చేసుకొని అదే రోజు ఓటు వేశారు.

అయితే, అభియోగాలు మోపిన ఈ 28 మందిలో సోమవారం ఉదయం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో 11 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఇద్దరు భారతీయులు అరెస్టయిన వారిలో ఉన్నారా లేదా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

చట్టం ఏం చెబుతోంది?

ఈ కేసులో నిందితులందరూ చట్టబద్ధమైన శాశ్వత నివాసితులు (LPRs) అనగా 'గ్రీన్ కార్డ్' హోల్డర్లే కావడం గమనార్హం. వీరికి అమెరికాలో నివసించే చట్టపరమైన వలస హోదా ఉన్నప్పటికీ, వారు యూఎస్ పౌరులు కానందున అమెరికా ఎన్నికల్లో ఓటు వేసే అర్హత లేదని న్యాయ శాఖ స్పష్టం చేసింది.

సహజసిద్ధ పౌరసత్వ దరఖాస్తులలో తప్పుడు ప్రకటనలు చేయడం, అక్రమంగా ఓటరు నమోదు చేసుకోని ఓటు వేయడం వంటి తీవ్రమైన నేరాల కింద వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఆరోపణలు రుజువైతే ప్రతి నిందితుడికి గరిష్టంగా ఐదేళ్ల వరకు ఫెడరల్ జైలు శిక్ష పడే అవకాశం ఉంది. కాలిఫోర్నియా ఎన్నికల అధికారులకు తాము అందించిన 20 వేల మందికి పైగా అనుమానిత నాన్-సిటిజెన్ రిజిస్ట్రాన్ల జాబితా నుంచి ఈ 28 మందిని గుర్తించినట్లు యాక్టింగ్ డిప్యూటీ అటార్నీ జనరల్ ట్రెంట్ మెట్‌కాటర్ లాస్ ఏంజిల్స్‌లో మీడియాకు తెలిపారు.

యూరప్‌లో భగ్గుమంటున్న నిరసన జ్వాలలు

ఫ్రాన్స్ నుంచి అల్బేనియా వరకు రగులుతున్న వీధులు!
పెరిగిన జీవన వ్యయం, గృహ సంక్షోభం, విద్యావ్యవస్థ క్షీణతపై మిలియన్ల మంది అగ్రహ్వాలలు
ఫ్రాన్స్, ఇటలీ, అల్బేనియా, స్పెయిన్లలో ఉద్రిక్త పరిస్థితులు.. వేలాది మంది అరెస్ట్
విఫలమవుతున్న ప్రభుత్వాలు, రాజకీయ ప్రయోజనాల కోసం దాడులు వాడుకుంటున్న నేతలు

బలగం టీవీ, మాడ్రిడ్



ఇంధన ధరల పెంపు, విద్యా వ్యవస్థల పతనం, క్షీణిస్తున్న ప్రభుత్వ సేవలు మరియు భరించలేని ఇంటి అద్దెల సంక్షోభం కలిసి ప్రస్తుతం యూరప్ ఖండాన్ని తీవ్ర ఆందోళనల్లోకి నెట్టివేశాయి. ఫ్రాన్స్, ఇటలీ, అల్బేనియా, స్పెయిన్, పోర్చుగల్ వంటి అనేక దేశాలలో వేలాది మంది యువకులు, విద్యార్థులు మరియు కార్మిక సంఘాలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. ఈ ఆందోళనలు పలుచోట్ల తీవ్ర హింసాత్మకంగా మారి, విధ్వంసం, లూటీలు, అగ్నిప్రమాదాలు మరియు పోలీసులతో ఘర్షణలకు దారితీస్తున్నాయి.

విద్యావ్యవస్థ, జీవన వ్యయంపై ఫ్రాన్స్, స్పెయిన్లలో నిరసనలు

ఫ్రాన్స్‌లో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, నిధుల కొరతను నిరసిస్తూ పాఠశాల విద్యార్థులు ప్రారంభించిన దిగ్బంధనాలు తీవ్ర రూపం దాల్చాయి. దీనికి కార్మిక సంఘాలు కూడా తోడవడంతో ఆందోళనలు దేశవ్యాప్తంగా విస్తరించాయి. వందలాది మంది శాంతియుతంగా ప్రదర్శనలు చేసినప్పటికీ, పారిస్, మార్సెయిల్, లియోన్, బోర్డియక్స్ వంటి నగరాల్లో తీవ్ర హింస, లూటీలు చోటుచేసుకున్నాయి. లిమోగెస్ నగరంలో 19వ శతాబ్దపు పురాతన సిటీ హాల్ భవనం అగ్నికి ఆహుతైంది. ఈ హింసాత్మక ఘటనల్లో ఇప్పటివరకు 2,400 మందిని పోలీసులు అరెస్టు చేశారు. బాధ్యులపై తీవ్ర చర్యలు ఉంటాయని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మక్రాన్ హెచ్చరించారు. మరోవైపు, స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల కోసం ఉపాధ్యాయులు నిరవధిక సమ్మె చేపట్టారు.

అందుబాటులో లేని ఇళ్ల అద్దెలు.. భగ్గుమంటున్న యూత్

స్పెయిన్, పోర్చుగల్‌లలో నివాస గృహాల అద్దెలు ఆకాశాన్నంటడంతో యువత రోడ్లపై టెంట్లు వేసుకుని నిరసనలు తెలుపుతున్నారు. మాడ్రిడ్‌లోని ప్యూర్టా డెల్ సోల్ చౌరస్తాలో ఇళ్ల అద్దెల పెంపుపై టెంట్లు వేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నారు. స్పెయిన్‌లో కనీస వేతనం 1,221 యూరోలు (సుమారు $1,370) ఉండగా, సాధారణ ఇళ్ల అద్దె సగటున 1,130 యూరోలుగా ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పబ్లిక్ ఒత్తిడితో ప్రభుత్వం హౌసింగ్ బిల్లు తీసుకురావాలని చూసినా పార్లమెంట్ ఆమోదం లభించకపోవడంతో, ప్రధానమంత్రి పెడ్రో సాంచెజ్ నవంబర్‌లో ముందస్తు ఎన్నికలకు పిలుపునిచ్చారు. పోర్చుగల్‌లోని లిస్బన్, పోర్టో నగరాల్లోనూ ఇదే తరహా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

ఇటలీ, అల్బేనియా, సెర్బియాలలో ముదురుతున్న ఉద్రిక్తతలు

ఇటలీ: 'ఇటాలియా ఇన్ పియాజ్జా' పేరుతో ప్రారంభమైన ఆందోళనలు ఉపాధి, వైద్యం, మెరుగైన వేతనాల కోసం మిలన్, ట్యూరిన్, బోలోగ్నా నగరాల్లో విస్తరించాయి. మిలన్ నగరంలో జరిగిన ఘర్షణల్లో 271 మందిని పోలీసులు అరెస్టు చేశారు. 'అక్టోబర్ 17 మూవ్‌మెంట్' ప్రతి శనివారం నిరసనలకు పిలుపునిచ్చింది.

అల్బేనియా: రాజధాని తిరానాలో అవినీతికి వ్యతిరేకంగా విద్యార్థులు మరియు ఫ్లెమింగో' ఉద్యమకారులు ఆరో రోజుగా తీవ్ర నిరసనలు తెలిపారు. సోషలిస్ట్ ప్రధాని ఎడి రామా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

సెర్బియా: ఈ నెల 25న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మాజీ నియంతృత్వ అధ్యక్షుడు అలెక్సాండర్ వుసిక్ తిరిగి అధికారం చేపట్టడాన్ని సవాల్ చేస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నారు.

రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న నేతలు

యూరప్‌లో చోటుచేసుకుంటున్న ఈ అశాంతిని కుడిపక్ష నాయకులు, విదేశీ నేతలు తమ రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నారు. యూఎస్ మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందిస్తూ.. "వలసదారులే ఫ్రాన్స్‌ను ఆక్రమించారు, వెంటనే సరిహద్దులు మూసివేయాలి" అని వ్యాఖ్యానించారు. అయితే ఫ్రాన్స్ అధికారులు మాత్రం ఈ హింసకు వలసదారులు కారణం కాదని స్పష్టం చేశారు. ఐరోపాలో ముఖ్యమైన ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నిరసనలు రాజకీయ ముఖచిత్రాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

యెమెన్‌లో ఘోర దాడి

హూతీల బాలిస్టిక్ క్షిపణి దాడిలో 53 మంది సైనికులు మృతి!

శిబిరంపై విరుచుకుపడిన హూతీలు
ఈ ఘటనలో మరో 200 మందికి పైగా తీవ్రంగా గాయపడిన వైనం
హూతీలకు భారీ మూల్యం తప్పదని యెమెన్ కౌన్సిల్ హెచ్చరిక

బలగం టీవీ, యెమెన్:



పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ యెమెన్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇరాన్ మద్దతు కలిగిన హూతీ తిరుగుబాటుదారులు సోమవారం షబ్వా ప్రావిన్స్‌లో ప్రభుత్వ భద్రతా దళాల సైనిక శిబిరంపై బాలిస్టిక్ క్షిపణులతో భీకర దాడికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటనలో కనీసం 53 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు యెమెన్‌లోని సైనిక అధికారులు, ప్రభుత్వం అధికారికంగా వివరాలు వెల్లడించారు. ఇటీవలి కాలంలో, ముఖ్యంగా ఈ వేసవిలో పోరాటం తీవ్రతరమైన తర్వాత జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఇదొకటిగా నిలిచింది.

శిక్షణలో ఉన్న కొత్త సిబ్బందిపై లక్షిత దాడి

యెమెన్ దక్షిణ ప్రాంతంలోని షబ్వా ప్రావిన్స్‌లో ఈ దాడి జరిగింది. అంతర్గత భద్రతా దళాల్లో చేరేందుకు శిక్షణ పొందుతున్న కొత్త సిబ్బందే లక్ష్యంగా ఈ హింసాకాండ చోటుచేసుకుంది. శిక్షణ కోసం సిబ్బంది అందరూ వరుస క్రమంలో నిల్చున్న సమయంలో ఏమాత్రం ఊహించని రీతిలో ఈ క్షిపణి దాడి జరిగినట్లు యెమెన్ సైనిక అధికారి తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక అంచనా ప్రకారమే మృతుల సంఖ్య 53గా ఉందని, రానున్న గంటల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ దాడి షబ్వా ప్రావిన్స్ భద్రతకే ఎసరు పెట్టేలా ఉందని అధికారులు అభివర్ణించారు. ఈ నేపథ్యంలో షబ్వా ప్రాంత భద్రతా సామర్థ్యాలను మరింత పెంచేందుకు తక్షణమే గగనతల రక్షణ వ్యవస్థలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి, సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలకు షబ్వా ప్రావిన్స్ విజ్ఞప్తి చేసింది.

తీవ్రంగా స్పందించిన యెమెన్ లీడర్‌షిప్ కౌన్సిల్

ఈ భీకర దాడిపై యెమెన్ రూలింగ్ ప్రెసిడెన్షియల్ లీడర్‌షిప్ కౌన్సిల్ అధిపతి రషాద్ అల్-అలీమి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఇరాన్ కుట్రలు ఎప్పుడైతే విఫలమవుతాయో, అప్పుడే హూతీలు ఇలాంటి కిరాతక ఉగ్రవాద దాడులకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. మరోవైపు, తమ శిక్షణ శిబిరాన్ని తామే లక్ష్యంగా చేసుకున్నట్లు హూతీ రెబల్స్ కూడా అంగీకరించడం గమనార్హం.

తీవ్రమవుతున్న అంతర్యుద్ధం.. సౌదీ సంకీర్ణ దళాల భారీ సైనిక చర్య

హూతీలకు, సౌదీ అరేబియా మద్దతు ఇస్తున్న యెమెన్ ప్రభుత్వ దళాల మధ్య పోరాటం.. ఫిబ్రవరిలో ప్రారంభమైన ఇరాన్ యుద్ధంతో మరింత ముదిరింది. ఈ పరిణామాలు 2022లో కుదిరిన కీలక కాల్పుల విరమణ ఒప్పందాన్ని పూర్తిగా దెబ్బతీశాయి. అప్పట్లో జరిగిన ఒప్పందం వల్ల యెమెన్ అంతర్యుద్ధం చాలా వరకు శాంతించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులతో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. గత కొన్ని వారాలుగా హూతీలు తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ విభిన్న ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. యెమెన్‌కు వందల మైళ్ల దూరంలో ఉన్న సౌదీ అరేబియాలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలు, కీలక చమురు, సైనిక మౌలిక సదుపాయాలు, చివరికి సౌదీ చమురు దిగ్గజం 'ఆరాంకో' ప్రధాన కార్యాలయంపైనా దాడులకు తెగబడ్డాయి.

మరోవైపు, ఆదివారం రోజు యెమెన్‌లోని హూతీల అధీనంలో కోల్పోయారు. సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలే ఈ వైమానిక దాడికి కారణమని హూతీల ఆరోగ్య మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఆరోపించింది.

కీలక సముద్ర మార్గంలో చెలరేగుతున్న ఆధిపత్య పోరు

ఉత్తర యెమెన్‌లో పుట్టుకొచ్చిన షియా మతపరమైన, రాజకీయ ఉద్యమ సంస్థే హూతీలు. యెమెన్ అంతర్యుద్ధంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వానికి సౌదీ అరేబియా మద్దతు ఇస్తుండటంతో ఆ దేశాన్ని హూతీలు నిరంతరం టార్గెట్ చేస్తున్నారు. 2015లో హూతీ రెబల్స్ యెమెన్ రాజధాని సనాతో సహా ఉత్తర యెమెన్‌లోని మెజార్టీ ప్రాంతాలను చేజిక్కించుకున్న తర్వాతే సౌదీ నేరుగా ఈ యుద్ధంలోకి ప్రవేశించాల్సి వచ్చింది.

ఇక ఇటీవలి కాలంలో ఎర్ర సముద్ర తీర ప్రాంతాల్లో, అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు హర్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయంగా అత్యంత కీలకమైన 'బాబ్ అల్-మందెబ్' జలసంధి సమీపంలో హూతీలు మరిన్ని భూభాగాలను ఆక్రమించుకున్నట్లు సమాచారం. ఈ వ్యూహాత్మక ప్రాంతం నుంచి హూతీలను వెనక్కి తరిమికొట్టేందుకు, కోల్పోయిన భూభాగాన్ని పూర్తిగా తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు ఈ నెలలోనే భారీ సైనిక చర్యను ప్రారంభించడం గమనార్హం.

అమెరికాలోని ప్రతి చిన్నారికి స్పేస్‌ఎక్స్ షేర్!



ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన:
వచ్చే ఏడాది ప్రతి చిన్నారికి ఒక షేర్ ఇస్తామన్న స్పేస్‌ఎక్స్ అధినేత
ఆంత్రోపిక్ ప్రకటనకు స్పందనగా మస్క్ సంచలన నిర్ణయం
సుమారు రూ.90 వేల కోట్ల విలువైన షేర్ల కేటాయింపుపై ఆసక్తికర చర్చ

బలగం టీవీ, వాషింగ్టన్

ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ (SpaceX) అధినేత ఎలాన్ మస్క్ మరోసారి సంచలన ప్రకటనతో వార్తల్లో నిలిచారు. అమెరికాలోని ప్రతి చిన్నారికి వచ్చే ఏడాది తన స్పేస్‌ఎక్స్ కంపెనీలో ఒక షేర్‌ను బహుమతిగా ఇస్తానని ఆయన ప్రకటించారు. ఈ విషయాన్ని సోమవారం తన అధికారిక 'ఎక్స్' (X) ఖాతా ద్వారా వెల్లడించారు. అయితే ఈ షేర్ల పంపిణీ ఏ విధంగా జరుగుతుంది? ఏ వయసు పిల్లలకు వర్తిస్తుంది? దీనికి సంబంధించిన అర్హతలేంటి? వంటి వివిధాంశాలపై మస్క్ ఇంకా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

ఆంత్రోపిక్ ప్రకటనకు కౌంటర్‌గా మస్క్ నిర్ణయం

కృత్రిమ మేధ (AI) రంగంలో ప్రముఖంగా పనిచేస్తున్న 'ఆంత్రోపిక్' సంస్థ ఇటీవల ఒక కీలక ప్రకటన చేసింది. తన కంపెనీ షేర్లలో కనీసం ఐదు శాతాన్ని ప్రజాప్రయోజనాల నిధికి కేటాయించనున్నట్లు వెల్లడించింది. ప్రైవేట్ కంపెనీగా దాని తాజా మార్కెట్ విలువ ప్రకారం ఈ వాటా సుమారు 48 బిలియన్ డాలర్లకు సమానం. లాభాపేక్ష లేని సంస్థలకు విరాళాలు అందించడం, ఏఐ టెక్నాలజీ వల్ల ఉపాధి కోల్పోతున్న వారికి సాయం చేయడం వంటి కార్యక్రమాలకు ఈ నిధిని ఉపయోగించనున్నారు.

ఈ ప్రకటనపై స్పందించిన ఎలాన్ మస్క్.. షేర్లను పబ్లిక్ ట్రస్ట్‌లకు ఇవ్వడం కంటే, నేరుగా ప్రజలకే అందించడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు. తాను కూడా సరిగ్గా అదే పద్ధతిలో చేయబోతున్నానని తెలిపారు. మస్క్ చేసిన ఈ ప్రకటన ప్రస్తుతం గ్లోబల్ టెక్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని, చర్చను రేకెత్తిస్తోంది.

యూఎస్ సెన్సస్ బ్యూరో (అమెరికా జనాభా లెక్కల సంస్థ) గణాంకాల ప్రకారం.. ఆ దేశంలో 18 ఏళ్లలోపు పిల్లలు దాదాపు 7.3 కోట్ల మంది ఉన్నారు. ప్రస్తుతం స్పేస్‌ఎక్స్ ఒక షేరు సుమారు 146 డాలర్లుగా అంచనా వేస్తే.. అమెరికాలోని ప్రతి చిన్నారికి ఒక్కో షేర్ చొప్పున కేటాయించాలంటే దాదాపు 10.7 బిలియన్ డాలర్లు (మన భారత కరెన్సీలో సుమారు రూ.90 వేల కోట్లకు పైగా) విలువైన షేర్లు అవసరమవుతాయి.

అయితే ఇది కేవలం ప్రస్తుత షేరు ధర ఆధారంగా చేసిన అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది పిల్లలకు ఈ షేర్లు అందుతాయి, మైనర్ల పేరిట ప్రత్యేక పెట్టుబడి ఖాతాలు (కస్టోడియన్ అకౌంట్స్) ఏ విధంగా ఏర్పాటు చేస్తారు, దేశంలోని కోట్లాది మంది పిల్లలకు ఈ షేర్లను లీగ్‌గా ఎలా బదిలీ చేస్తారనే అంశాలపై పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది.

జమ్మూకశ్మీర్‌పై ఐఓసీ తీర్మానం.. పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం!

ఓఐసీ వ్యాఖ్యలు దురుద్దేశపూరితం, అసత్యమని కొట్టిపారేసిన విదేశాంగ శాఖ
జమ్మూకశ్మీర్, లద్దాఖ్ భారత్‌లో విడదీయరాని అంతర్భాగాలు
పీఓకేలో మానవ హక్కుల ఉల్లంఘనను దాచలేరంటూ పాక్‌పై మండిపాటు

బలగం టీవీ, న్యూఢిల్లీ



జమ్మూకశ్మీర్ అంశంపై ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (OIC) తీసుకున్న తీర్మానాన్ని భారతదేశం తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ తన మత విద్వేష అజెండా కోసం ఈ అంతర్జాతీయ కూటమిని మరోసారి దుర్వినియోగం చేసిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ (MEA) మండిపడింది. ఓఐసీ వేదికగా భారత్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలన్నీ దురుద్దేశపూరితమైనవని, పక్షపాతంతో కూడుకున్నవని మరియు పూర్తిగా అసత్యమని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సోమవారం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

రాజకీయ ప్రచారాలతో వాస్తవాన్ని మార్చలేరు

అక్టోబర్ 17, 18 తేదీలలో ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో జరిగిన ఓఐసీ విదేశాంగ మంత్రుల మండలి సమావేశ తీర్మానాలలో భారత్‌కు వ్యతిరేకంగా చేసిన ప్రతిపాదనలను ఖచ్చితంగా తిరస్కరిస్తున్నట్లు ఎంఈఏ పేర్కొంది. "భారత్‌కు వ్యతిరేక వ్యాఖ్యల వెనుక పాకిస్థాన్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటకం, మెరుగైన కనెక్టివిటీ ద్వారా స్థానిక ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని పేర్కొంది. దీనికి పూర్తి భిన్నంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (PoK)లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఎద్దేవా చేసింది. పీఓకేలో తమ హక్కుల కోసం నిరసన తెలుపుతున్న ప్రజలపై పాక్ ప్రభుత్వం దారుణమైన హింసను, అణచివేతను ప్రయోగిస్తూ మహిళలు, చిన్నారులతో సహా పలువురిని పొట్టనబెట్టుకుందని విమర్శించింది. తీవ్రమైన మీడియా బ్లాక్‌అవుట్ విధించినప్పటికీ అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను పాకిస్థాన్ ఎంతమాత్రమూ దాచలేకపోతోందని మండిపడింది.

సొంత విశ్వసనీయతను కోల్పోతున్న OIC

జమ్మూకశ్మీర్ విషయంలో ప్రస్తుతం మిగిలి ఉన్న ఏకైక సమస్య పాకిస్థాన్ తమ అక్రమ ఆక్రమణలో ఉన్న ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయడం, సీమాంతర ఉగ్రవాదానికి అందిస్తున్న మద్దతును పూర్తిగా నిలిపివేయడమేనని భారత్ పునరుద్ఘాటించింది. తమ దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దారుణ వేధింపులు, మతపరమైన హింస నుంచి అంతర్జాతీయ సమాజం దృష్టిని మళ్లించడానికే ఇస్లామోఫోబియా సాకుతో భారత్‌పై పాక్ నిస్సహాయ ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. పాకిస్థాన్ అబద్ధపు ప్రచారాలకు నిరంతరం వేదికగా నిలవడం వల్ల ఓఐసీ అంతర్జాతీయంగా తన సొంత విశ్వసనీయతను, సమగ్రతను కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా ఆ సంస్థ సభ్య దేశాలు వాస్తవాలను గ్రహించి ఓఐసీలో తగిన మార్పులు తీసుకురావాలని సూచించింది.

భారత్-యుఎస్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తుది దశకు

బలగం టీవీ, న్యూఢిల్లీ/వాషింగ్టన్:

భారత్, అమెరికా (యుఎస్) మధ్య ప్రతిపాదనలో ఉన్న చారిత్రాత్మక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తుది ఘట్టానికి చేరుకుందని, ఇరుదేశాలు "చాలా సమీపంలో" ఉన్నాయని అమెరికా స్టేట్ సెక్రటరీ (విదేశాంగ మంత్రి) మార్కో రుబియో వెల్లడించారు. అంతర్జాతీయ ఇంధన సరఫరా, చమురు ధరలు మరియు జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు రష్యా చమురుపై ఆంక్షల మినహాయింపు విషయంలో వాషింగ్టన్ తీసుకునే నిర్ణయాలను ఎలా ప్రభావితం చేస్తాయో ఆయన వివరించారు. అక్టోబర్ 20న ముంబై వేదికగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో జరగనున్న కీలక సమావేశానికి ముందు రుబియో చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

రష్యా చమురు, గ్యాస్‌పై విధించిన ఆంక్షల నుండి కొన్ని దేశాలకు ఇచ్చే మినహాయింపులపై స్పందిస్తూ.. అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన సరఫరా మరియు ధరల సమతుల్యతను కాపాడటానికి అమెరికా ఈ నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తోందని రుబియో తెలిపారు. "ప్రతి దేశానికి సంబంధించి అనేక సంక్లిష్టమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. భౌగోళిక వాస్తవాలు చాలా కీలకమైనవి. కొన్ని దేశాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇంధనాన్ని సమకూర్చుకోవడం ఎంతో కష్టంతో కూడుకున్న పని" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భౌగోళిక పరిస్థితులను సాకుగా చూపడం లేదని, అయితే విదేశాంగ విధాన నిర్ణయాలు తీసుకునేటప్పుడు వీటిని సమతుల్యం చేసుకోవడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

భారత్‌తో సాగుతున్న వాణిజ్య చర్చలను కూడా ఈ భద్రతా మినహాయింపుల విశాల దృక్పథంలో భాగంగానే అమెరికా చూస్తోందని ఆయన అనుసంధానించారు.


లీగల్ డ్రాఫ్టింగ్ దశలో వాణిజ్య ఒప్పందం

భారత కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల ప్రకటిస్తూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మొదటి విడత (ఫస్ట్ ట్రంచ్) చర్చలు పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తయి ఒప్పందం అమల్లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటూనే ఈ ఒప్పందాన్ని కొలిక్కి తెస్తున్నామని, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు అత్యంత దృఢంగా ఉన్నాయని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.

జైశంకర్ - రుబియో భేటీ: ఎజెండా ఇదీ!

భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, అమెరికా స్టేట్ సెక్రటరీ మార్కో రుబియో మధ్య ముంబైలో జరిగే సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి

తొలిరోజే భారత్ అద్భుత ప్రదర్శన..









ఆసియా పారా గేమ్స్ లో 11 పతకాలతో ఘనమైన ఆరంభం!

4 స్వర్ణాలు, 5 రజతాలు, 2 కాంస్యాలతో పతకాల పట్టికలో నాల్గో స్థానంలో భారత్

మోనా అగర్వాల్, నిషాద్ కుమార్, సౌమ్య, రింకూలకు పసిడి పతకాలు

ప్రపంచ రికార్డులను సమం చేసి సంచలనం సృష్టించిన ఆర్చర్ శీతల్ దేవి

బలగం టీవీ, న్యూఢిల్లీ

ఆసియా పారా గేమ్స్‌లో భారత క్రీడాకారులు అంచనాలకు మించి రాణించి అద్భుతమైన శుభారంభం చేశారు. పోటీల తొలిరోజే భారత అథ్లెట్లు అసాధారణ ప్రతిభ కనబరిచి ఏకంగా 11 పతకాలను తమ ఖాతాలో వేసుకున్నారు. ఇందులో 4 స్వర్ణాలు, 5 రజతాలు, 2 కాంస్యాలు ఉన్నాయి. షూటింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ, జూడో, స్విమ్మింగ్ వంటి పలు విభాగాల్లో సత్తా చాటిన మన అథ్లెట్లు.. పతకాల పట్టికలో భారత్‌ను నాల్గో స్థానంలో నిలిపారు.

షూటింగ్‌లో మోనా అగర్వాల్ పసిడి.. అవని లేఖరాకు రజతం

భారత పతకాల వేటకు షూటర్ మోనా అగర్వాల్ గోల్డెన్ స్టార్ట్ అందించారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్ హెచ్ 1 విభాగంలో ఆమె స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. ఫైనల్లో ఆరో స్థానం నుంచి అద్భుతంగా పుంజుకున్న మోనా, 250.0 పాయింట్లతో సరికొత్త ఆసియా పారా క్రీడల రికార్డును నెలకొల్పారు. ఈ హోరాహోరీ పోరులో రెండుసార్లు పారాలింపిక్స్ ఛాంపియన్‌గా నిలిచిన మరో భారత షూటర్ అవని లేఖరాను వెనక్కి నెట్టి మోనా అగ్రస్థానాన్ని దక్కించుకోగా, అవని రజతంతో సరిపెట్టుకున్నారు. ఈ విజయంతో మోనా.. 2028 లాస్ ఏంజెల్స్ పారాలింపిక్స్‌కు కోటాను కూడా ఖరారు చేసుకున్నారు.

అథ్లెటిక్స్‌లో దుమ్మురేపిన నిషాద్, సౌమ్య, రింకూ

పారా అథ్లెటిక్స్ విభాగంలో భారత క్రీడాకారులు పతకాల పంట పండించారు:

లాంగ్ జంప్: తొలిసారిగా అంతర్జాతీయ లాంగ్‌జంప్ పోటీలో పాల్గొన్న నిషాద్ కుమార్ 7.11 మీటర్ల దూరం దూకి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఆరేళ్ల వయసులో ప్రమాదవశాత్తు కుడిచేయి కోల్పోయిన ఆయన, పట్టుదలతో ఈ ఘనత సాధించడం విశేషం.

పరుగు పందెం: మహిళల 1500 మీటర్ల టీ12/టీ13 విభాగంలో దృష్టిలోపం ఉన్న అథ్లెట్ సౌమ్య 5 నిమిషాల 12.39 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణం గెలిచారు. ఇదే





పోటీలో వెంకటేశ్ రాధ రజతం సాధించగా, టీ11 విభాగంలో రవన్నీ వలసనైనికి కాంస్యం దక్కింది.

జావెలిన్ త్రో: పురుషుల ఎఫ్46 జావెలిన్ త్రోలో రింకూ (65.11 మీటర్లు) స్వర్ణం సాధించగా, అజీత్ సింగ్ (65.02 మీటర్లు) రజతం కైవసం చేసుకున్నారు. ఇద్దరూ తమ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేశారు.

ఆర్చరీలో శీతల్ దేవి విశ్వరూపం.. రికార్డుల మోత

చేతులు లేకుండానే విలువిద్యలో అద్భుతాలు సృష్టిస్తున్న భారత స్టార్ ఆర్చర్ శీతల్ దేవి మరోసారి అంతర్జాతీయ వేదికపై సంచలనం సృష్టించారు. మహిళల కాంపౌండ్ విభాగం అర్హత పోటీల్లో ప్రపంచ రికార్డును సమం చేసిన ఆమె.. ఆ తర్వాత రాకేశ్ కుమార్‌తో కలిసి మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పి అగ్రస్థానంలో నిలిచారు. శీతల్ దేవి ప్రదర్శన భారత బృందానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

జూడో, స్విమ్మింగ్‌లలోనూ పతకాల జోరు

జూడో: మహిళల జె2-52 కిలోల విభాగంలో కోకిల రజత పతకం సాధించగా, పురుషుల జె1-70 కిలోల విభాగంలో కపిల్ పర్మార్ కాంస్య పతకం కైవసం చేసుకున్నారు.

స్విమ్మింగ్: పురుషుల 100 మీటర్ల ఫ్రీస్టైల్ ఎస్13 విభాగంలో రవి కార్తిక్ బుడిగిరి 56.68 సెకన్లలో రేసును పూర్తి చేసి రజత పతకాన్ని సాధించారు.

మరోవైపు టేబుల్ టెన్నిస్ విభాగంలో పారాలింపిక్స్ రజత పతక విజేత భవీనా పటేల్, ప్రాచీ పాండే, సోనాల్‌బెన్‌లు సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లి పతకాలను ఖాయం చేసుకున్నారు. అలాగే పారా బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో నితేశ్ కుమార్, తులసిమతి మురుగేశన్ జోడీ కూడా సెమీస్‌లోకి ప్రవేశించి పతకంపై ఆశలు రేపింది.

బీసీసీఐ జాతీయ సెలెక్టర్‌గా రమేష్ పోవార్ ఎంపిక..





ఛైర్మన్‌గా కొనసాగనున్న ప్రజ్ఞాన్ ఓజా!

అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియడంతో సెలక్షన్ కమిటీలో మార్పులు

ఛైర్మన్ రేసులో వసీం జాఫర్ పేరు ఉన్నప్పటికీ రమేష్ పోవార్ వైపే 'సిఏసి' మొగ్గు

అగార్కర్ సేవలను కొనియాడిన బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా

బలగం టీవీ, బెంగళూరు:

భారత పురుషుల క్రికెట్ జట్టు సీనియర్ సెలక్షన్ కమిటీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఆఫ్ స్పిన్నర్ రమేష్ పోవార్ జాతీయ సీనియర్ సెలెక్టర్‌గా ఎంపికయ్యారు. అక్టోబర్ 4తో అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్ ముగియడంతో ఖాళీ అయిన స్థానంలో పోవార్‌ను నియమించారు. అదే సమయంలో, తాత్కాలిక ఛైర్మన్‌గా ఉన్న మాజీ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజానే సీనియారిటీ ప్రాతిపదికన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతారని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారికంగా ప్రకటించింది. ఓజా తన ఐదేళ్ల కెరీర్‌లో భారత్ తరఫున 24 టెస్టులు ఆడారు.

ఏకగ్రీవంగా రమేష్ పోవార్ ఎంపిక

మాజీ ఆటగాళ్లు అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతో కూడిన క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సిఏసి) ఏకగ్రీవంగా రమేష్ పోవార్ పేరును రికమండ్ చేసిందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఒక ప్రకటనలో తెలిపారు. 48 ఏళ్ల పోవార్ తన కెరీర్‌లో భారత్ తరఫున 2 టెస్టులు, 31 వన్డేలకు ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా, ముంబై, గుజరాత్ జట్ల కోచ్‌గా, అలాగే బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ కోచ్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించారు. ఆయన కోచ్‌గా ఉన్న సమయంలో భారత మహిళల జట్టు 2022 ఆసియా కప్ టైటిల్‌తో పాటు కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకం సాధించింది. అంతర్జాతీయ కెరీర్ చిన్నదే అయినప్పటికీ, ముంబై రంజీ దిగ్గజమైన పోవార్ 148 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 470 వికెట్లు పడగొట్టడమే కాకుండా 7 సెంచరీలు, 17 అర్ధసెంచరీలతో 4,245 పరుగులు చేశారు.

సిఏసి ఇంటర్వ్యూలు - రేసులో జాఫర్ ఉన్నప్పటికీ..

అక్టోబర్ 15న ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో సెలెక్టర్ పోస్టు కోసం దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. రమేష్ పోవార్‌తో పాటు మాజీ క్రికెటర్లు సలీల్ అంకోలా, వసీం జాఫర్, జాకబ్ మార్టిన్, కానర్ విలియమ్స్ ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 31 టెస్టులు ఆడిన వసీం జాఫర్ ఎంపికై ఉంటే, నిబంధనల ప్రకారం ప్రజ్ఞాన్ ఓజా (24 టెస్టులు) కంటే ఎక్కువ అనుభవం ఉన్నందున ఆయనే ఛైర్మన్ అయ్యేవారు. అయితే, దక్షిణాఫ్రికాలో జరగనున్న 2027 వన్డే ప్రపంచ కప్ వరకు సెలక్షన్ కమిటీ నాయకత్వంలో స్థిరత్వం, కొనసాగింపు ఉండాలనే ఉద్దేశంతో సిఏసి చివరికి పోవార్ వైపే మొగ్గు చూపింది.

అజిత్ అగార్కర్‌కు కృతజ్ఞతలు తెలిపిన బీసీసీఐ

సుమారు 15 నెలల పాటు సీనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా విశేష సేవలు అందించిన అజిత్ అగార్కర్ సహకారాన్ని బీసీసీఐ కొనియాడింది. "జూలై 2023లో బాధ్యతలు చేపట్టిన అగార్కర్ నేతృత్వంలోని కమిటీ అత్యంత కీలకమైన కాలంలో విజయవంతంగా పనిచేసింది. ఆయన హయాంలో భారత్ మూడు ఐసీసీ ట్రోఫీలు, రెండు ఆసియా కప్ టైటిళ్లు, వరుసగా ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలను సాధించింది" అని సైకియా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత పురుషుల సీనియర్ సెలక్షన్ కమిటీ:

ప్రజ్ఞాన్ ఓజా (ఛైర్మన్), శివ సుందర్ దాస్, ఆర్పీ సింగ్, అజయ్ రాత్రా, రమేష్ పోవార్.

జాతీయ బ్యాండీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ రన్నరప్!

ఢిల్లీలో జరిగిన 8వ జాతీయ పోటీల్లో మెరిసిన తెలంగాణ యువ జట్టు

3 స్వర్ణాలు, ఒక రజతంతో సాధించిన 18 పాయింట్లు

19 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన హర్యానా

బలగం టీవీ, హైదరాబాద్



బ్యాండీ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఢిల్లీ వేదికగా నిర్వహించిన 8వ జాతీయ బ్యాండీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి రన్నరప్‌గా నిలిచింది.

సాకర్, ఐస్ స్కేటింగ్ విభాగాల్లో నిర్వహించిన పలు పోటీల్లో తెలంగాణ యువ జట్టు ప్రతిభ చాటింది. టోర్నీలో మొత్తం 3 స్వర్ణాలు, ఒక రజత పతకాన్ని కైవసం చేసుకున్న తెలంగాణ జట్టు.. 18 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండో స్థానాన్ని దక్కించుకుంది.

మరోవైపు, 19 పాయింట్లు (3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యం) సాధించిన హర్యానా జట్టు తృటిలో పైచేయి సాధించి అగ్రస్థానాన్ని (చాంపియన్‌షిప్) సొంతం చేసుకుంది. తెలంగాణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో పతకాలతో మెరవడం పట్ల క్రీడా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

ఆంధ్రాతో మ్యాచ్‌లో హైదరాబాద్‌దే పైచేయి..

తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం!

మరోసారి 5 వికెట్లతో చెలరేగిన స్పిన్ ఆల్‌రౌండర్ తనయ్ త్యాగరాజన్ (5/63)

184 పరుగులకే కుప్పకూలిన ఆంధ్రా.. షేక్ రషీద్ (61) టాప్ స్కోరర్

రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 78 పరుగులు.. ప్రస్తుతం 169 పరుగుల భారీ ఆధిక్యంలో హైదరాబాద్

బలగం టీవీ, విజయవాడ

రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు తన జోరును కొనసాగిస్తోంది. ఆంధ్రాతో జరుగుతున్న రెండో మ్యాచ్‌లో హైదరాబాద్ బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. తొలి మ్యాచ్‌లో త్రిపురపై ఆల్‌రౌండ్ ప్రదర్శనతో విజయం అందించడంలో కీలకపాత్ర పోషించిన స్పిన్ ఆల్‌రౌండర్ తనయ్ త్యాగరాజన్ (5/63) ఈ మ్యాచ్‌లోనూ అజేయమైన ఐదు వికెట్లతో చెలరేగారు. తనయ్ మ్యాజిక్ స్పిన్‌తో ఆంధ్రా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 184 పరుగులకే కుప్పకూలింది. దీంతో హైదరాబాద్‌కు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

ఆంధ్రా బ్యాటర్లలో షేక్ రషీద్ (61) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ ఐదు వికెట్లు పడగొట్టగా.. అనికేత్ రెడ్డి (2/60) రెండు వికెట్లు, కెప్టెన్ మహ్మద్ సిరాజ్ (1/31) ఒక వికెట్ దక్కించుకున్నారు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్.. రెండో రోజు



ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. ప్రస్తుతం హైదరాబాద్ మొత్తం 169 పరుగుల భారీ ఆధిక్యంలో కొనసాగుతోంది. ఓపెనర్ తన్మయ్ (49 నాటౌట్) తృటిలో అర్ధశతకం కోల్పోయి అజేయంగా క్రీజులో ఉండగా, రాహుల్ సింగ్ (2*) అతడికి తోడుగా ఉన్నారు.

స్పిన్నర్ల జోరు.. బెంగాల్-సర్వీసెస్ మ్యాచ్ రసవత్తరం!

బెంగాల్‌తో మ్యాచ్‌లో సర్వీసెస్ ముందు 209 పరుగుల లక్ష్యం

ఆయుష్ బదోని (217), ప్రియాన్ష్ ఆర్య (199) డబుల్ సెంచరీ తృటిలో కోల్పోవడంతో భారీ స్కోరు సాధించిన ఢిల్లీ

ఒడిశాపై పట్టు బిగించిన కేరళ.. సెంచరీతో మెరిసిన మహ్మద్ అజారుద్దీన్

బలగం టీవీ, న్యూఢిల్లీ:

రంజీ ట్రోఫీ గ్రూప్-సి మ్యాచ్‌లలో రెండో రోజు ఆట పూర్తిగా స్పిన్నర్ల హవా సాగింది. రికార్డు స్థాయిలో 15 వికెట్లు నేలకూలిన బెంగాల్-సర్వీసెస్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. పీలామ్ 'ఎ' మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 184 పరుగులు చేయగా.. సర్వీసెస్ జట్టు 62.2 ఓవర్లలో 122 పరుగులకే కుప్పకూలింది. బెంగాల్ స్పిన్నర్లు షాబాజ్ అహ్మద్ (4/35), అమీర్ గని (4/31), ప్రదీప్త ప్రమానిక్ (2/31) కలిసి సర్వీసెస్ పది వికెట్లను పడగొట్టారు. సర్వీసెస్ కెప్టెన్ రజత్ పలివాల్ (48 నాటౌట్) పోరాడారు.

అనంతరం 62 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో బరిలోకి దిగిన బెంగాల్.. సర్వీసెస్ స్పిన్నర్ రా□□ల్ సింగ్ (5/39) దాటికి రెండో ఇన్నింగ్స్‌లో 52.5 ఓవర్లలో 146 పరుగులకే ఆలైంది. అభిమన్యు ఈశ్వరన్ (30) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దీంతో సర్వీసెస్ ముందు 209 పరుగుల విజయలక్ష్యం నిలిచింది. లక్ష్యఛేదనకు దిగిన సర్వీసెస్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 12 పరుగులు చేసింది.

ఆయుష్ బదోని డబుల్ సెంచరీ.. భారీ స్కోరు దిశగా ఢిల్లీ

ఢిల్లీలోని పీలామ్ 'ఈ' మైదానంలో బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. గ్రూప్-లీడర్ గుజరాత్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 648 పరుగులు భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. శనివారం నాటి ఆటలో ప్రియాన్ష్ ఆర్య (199) తృటిలో డబుల్ సెంచరీ కోల్పోగా.. కెప్టెన్ ఆయుష్ బదోని అద్భుతమైన డబుల్ సెంచరీ (217 పరుగులు, 246 బంతుల్లో, 22 ఫోర్లు, 2 సిక్సర్లు) సాధించి మెరిశాడు. సుమిత్ మాథుర్ (92), అనుజ్ రావత్ (61 నాటౌట్) రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన గుజరాత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 98 పరుగులు చేసింది. గుజరాత్ జట్టు ప్రస్తుతం 550 పరుగుల వెనుకంజలో ఉంది.

ఒడిశాపై పైచేయి సాధించిన కేరళ

తిరువనంతపురం వేదికగా ఒడిశాతో జరుగుతున్న మ్యాచ్‌లో కేరళ పట్టు బిగించింది. ఓవర్‌నైట్ స్కోరు 245/6 తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 404 పరుగులకు ఆలైంది. వికెట్ కీపర్-బ్యాటర్ మహ్మద్ అజారుద్దీన్ (139 నాటౌట్, 263 బంతుల్లో 11 ఫోర్లు) అజేయ సెంచరీతో రాణించగా, ఆదిత్య సర్వతే (53) అర్ధశతకం సాధించాడు. ఒడిశా బౌలర్లలో లలిత్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టారు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఒడిశా.. ఆదిత్య సర్వతే (2/27) ధాటికి రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. గౌరవ్ చౌదరి (50) అర్ధశతకం సాధించగా, కేరళ ఇంకా 290 పరుగులు ఆధిక్యంలో కొనసాగుతోంది.

మరోవైపు పూణేలో జరుగుతున్న మ్యాచ్‌లో జార్ఖండ్ తొలి ఇన్నింగ్స్‌లో 169 పరుగులకు ఆలైంది. మహారాష్ట్ర జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్లకు 403 పరుగులు చేసింది. దిగ్విజయ్ పాటిల్ (148), అంకిత్ బావ్నే (120 బ్యాటింగ్) శతకాలతో చెలరేగారు.

146 మందితో తుది జాబితా విడుదల..

ముందంజులో కమలిని, మోలిన్యూ, డంగ్లీ!

అక్టోబర్ 28న కొచ్చి వేదికగా మహిళల ప్రీమియర్ లీగ్ వేలం

27 ఖాళీల కోసం పోటీపడనున్న 146 మంది క్రీడాకారిణులు

గరిష్టంగా రూ. 50 లక్షల బేస్ ప్రైస్ కేటగిరీలో

సోఫియా డంగ్లీ, సోఫీ మోలిన్యూ

బలగం టీవీ, న్యూఢిల్లీ:

మహిళల ప్రీమియర్ లీగ్ (WPL) తదుపరి సీజన్‌కు సంబంధించిన వేలం ప్రక్రియ వేడెక్కింది. అక్టోబర్ 28న కేరళలోని కొచ్చి వేదికగా జరగనున్న డబ్ల్యూపీఎల్ వేలం కోసం మొత్తం 146 మంది క్రీడాకారిణులతో కూడిన తుది జాబితాను నిర్వాహకులు ప్రకటించారు. లీగ్‌లోని వివిధ జట్లలో అందుబాటులో ఉన్న 27 ఖాళీల కోసం ఈ ప్లేయర్లు పోటీపడనున్నారు.

ఈ వేలం పూల్‌లో మొత్తం 22 మంది క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్లు, 14 మంది క్యాప్డ్ ఓవర్సీస్ క్రికెటర్లు, 97 మంది అన్‌క్యాప్డ్ ఇండియన్స్ మరియు 13 మంది అన్‌క్యాప్డ్ విదేశీ క్రీడాకారిణులు చోటు దక్కించుకున్నారు.

బేస్ ప్రైస్ వివరాలు మరియు కీలక ఆటగాళ్లు

వేలం కోసం ఐదు రకాల బేస్ ప్రైస్ స్లాబ్‌లను (రూ. 50 లక్షలు, రూ. 40 లక్షలు, రూ. 30 లక్షలు, రూ. 20 లక్షలు, రూ. 10 లక్షలు) నిర్ణయించారు.

రూ. 50 లక్షల గరిష్ట బేస్ ప్రైస్: ఈ అత్యున్నత కేటగిరీలో కేవలం ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే ఉన్నారు. వారిలో రాయల్ ఛాలెంజర్స్ Bengaluru (RCB) చేత విడుదల చేయబడిన ఆస్ట్రేలియా స్పిన్నర్ సోఫీ మోలిన్యూ (Sophie Molineux), ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ సోఫియా డంగ్లీ (Sophia Dunkley - గతంలో గుజరాత్ జెయింట్స్ తరఫున ఆడింది) ఉన్నారు.

రూ. 40 లక్షల కేటగిరీ: ముంబై ఇండియన్స్ విడుదల చేసిన హార్డ్ హిట్టింగ్ భారత వికెట్ కీపర్-బ్యాటర్ జి. కమలిని రూ. 40 లక్షల బేస్ ప్రైస్‌తో బరిలో నిలిచారు. ఈ జాబితాలోనే భారత్‌కు చెందిన కిరణ్ నవ్‌గిరే, ఆస్ట్రేలియా ఆటగాళ్లు హెథర్ గ్రాహం, జెస్ జోనాసెన్ కూడా ఉన్నారు.

రూ. 30 లక్షల కేటగిరీ: ఢిల్లీ క్యాపిటల్స్ వదులుకున్న ఆల్ రౌండర్ స్నేహ్ రాణా, శ్రీలంక మహిళా జట్టు కెప్టెన్ చమరి ఆటపట్టు ఈ విభాగంలో తమ పేరును నమోదు చేసుకున్నారు.

మొత్తంగా చూస్తే, ఫ్రాంచైజీలు వదిలేసిన ప్రముఖ స్టార్ ఆటగాళ్లు మళ్లీ వేలంలోకి వస్తుండటంతో ఈసారి డబ్ల్యూపీఎల్ మినీ వేలం మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉంది.

యుఈఎఫ్ఏ అల్టిమేటం

ఫిఫా అధ్యక్షుడికి నవంబర్ 2 డెడ్‌లైన్ విధించిన యూరప్!

గియాని ఇన్‌ఫాంటినో రహస్య పెట్టుబడి ప్రణాళికపై పత్రాలు ఇవ్వాలని డిమాండ్

42 కీలక ప్రశ్నలతో పాటు మార్క్ ఆంథోనీ చెల్లింపులు, ట్రంప్ కుటుంబ సంబంధాలపై స్పష్టత కోరిన యుఈఎఫ్ఏ

మార్చిలో జరగనున్న ఫిఫా ఎన్నికలకు ముందు పెరుగుతున్న రాజకీయ వేడి

బలగం టీవీ, లండన్:

అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (FIFA) అధ్యక్ష పదవి వ్యవహారంలో పవర్ పాలిటిక్స్ తారాస్థాయికి చేరాయి. ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్‌ఫాంటినో (Gianni Infantino) రహస్యంగా చేపట్టి, తీవ్ర వ్యతిరేకత రావడంతో విరమించుకున్న 4.2 బిలియన్ డాలర్ల వరల్డ్ కప్ పెట్టుబడి ప్రణాళికకు సంబంధించిన డాక్యుమెంట్‌లను విడుదల చేయాలని యూఈఎఫ్ఏ (UEFA) ఫిఫాకు స్పష్టమైన డెడ్‌లైన్ విధించింది. దీనికోసం నవంబర్ 2వ తేదీని తుది గడువుగా నిర్దేశిస్తూ అధికారిక లేఖ పంపింది. గత వారం జరిగిన ఫిఫా కౌన్సిల్ సమావేశంలో ఇన్‌ఫాంటినో సరైన సమాధానాలు ఇవ్వకపోవడం, ఎలాంటి పత్రాలు అందించకపోవడంతో యూరప్ ప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

ఇన్‌ఫాంటినో వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన యుఈఎఫ్ఏ.. ఆయనకు సంబంధించిన మొత్తం 42 ప్రశ్నలతో కూడిన జాబితాను ఫిఫా ముందుంచింది. నవంబర్ 2లోపు వీటికి సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ ప్రశ్నలలో ముఖ్యమైనవి:

గియాని ఇన్‌ఫాంటినో వ్యక్తిగత వేతన ప్యాకేజీ వివరాలు.

ప్రముఖ గాయకుడు మార్క్ ఆంథోనీకి చేసిన ఆర్థిక చెల్లింపులు.

అమెరికా స్టైకర్ ఫోలరిన్ బాలొగన్ క్రమశిక్షణా కేసుకు సంబంధించిన వ్యవహారం.

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన కుటుంబ సభ్యులతో ఉన్న వ్యాపార, రాజకీయ సంబంధాలు.ఫిఫా స్వతంత్ర న్యాయ, ఎన్నికల, నీతి సంఘాల (judicial, electoral, ethics committees) స్వయంప్రతిపత్తి.

ఈ వివాదాస్పద పెట్టుబడి ప్రణాళిక ('FIFA Forward Enterprise' - FFE)కు సంబంధించి డాక్యుమెంట్లు మరియు సాక్ష్యాలను అందించాలని కోరుతూ యూఈఎఫ్ఏ ఇప్పటికే అమెరికా ఫెడరల్ కోర్టులను ఆశ్రయించింది. అయితే, యుఈఎఫ్ఏ తమ అధ్యక్షుడిని వేధించడానికే ఈ ప్రయత్నాలు చేస్తోందని ఫిఫా లాయర్లు వాదిస్తున్నారు.



మళ్లీ తడబడిన సఫారీ బ్యాటర్లు!

వర్షం కారణంగా రెండో రోజు కేవలం 31 ఓవర్ల ఆటే సాధ్యం

ఆట ముగిసే సమయానికి 5 వికెట్లకు 97 పరుగులు చేసిన సౌతాఫ్రికా

స్కాట్ బొలాండ్ (4/31) నిప్పులు చెరిగే బౌలింగ్.. నిలకడగా ఆడుతున్న బవుమా (41 నాటౌట్)

బలగం టీవీ, గెబెహా:

సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లోనూ దక్షిణాఫ్రికా బ్యాటర్ల వరుస తడబాటు కొనసాగుతోంది. వర్షం కారణంగా మ్యాచ్ రెండో రోజు తీవ్ర అంతరాయం ఏర్పడగా, కేవలం 31 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఆట ముగిసే సమయానికి సౌతాఫ్రికా తమ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసింది.

ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బొలాండ్ (4/31) మరోసారి సంచలన బౌలింగ్‌తో నిప్పులు చెరిగి సఫారీ టాప్‌ఆర్డర్‌ను తీవ్రంగా దెబ్బతీశాడు. అయితే, జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా (41 నాటౌట్) బాధ్యతాయుతమైన ఆటతీరుతో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడుతూ జట్టును ఆదుకున్నాడు. దినేష్ కార్తీక్ తరహాలోనే పట్టుదలతో క్రీజులో నిలిచిన ఆయన, మ్యాచ్‌ను మరింత ముందుకు నడిపించేందుకు పోరాడుతున్నాడు.